




సూర్య

వేటి దినపత్రిక

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

బుధవారం [redacted] డిసెంబర్ 2024 : పేజీలు 8







# విద్యారంగంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

## జిల్లా కలెక్టర్ డా.. శ్రీధర్ చెరుకూరి



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: 2024-25 టెన్త్, ఇంటర్, డిగ్రీ ఆకాడమిక్ ఫలితాల్లో.. 100% ఉత్తీర్ణతను పెంపొందించి. విద్యాశాఖలో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో పరీక్షా ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యాశాఖ అధికా రులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. విద్యాసంస్థల్లో విద్యాభి వృద్ధి, ఉత్తీర్ణత శాతాన్ని శాతాన్ని పెంచే దిశగా కార్యాచ రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందిం చడంలో పాటు.. వారిలో మానసిక వికాసం, నైపుణ్య, నైతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం.. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి.. విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాల న్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య సామర్థ్యం, ఎత్తు, బరువు ప్రమాణాలను.. ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంతో పాటు కౌమార బాలికల పర్సనల్ కేర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించా రు.ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీ డియట్ కళాశాలల్లో అన్ని రకాలైన మౌలిక సదుపాయాలతో పాటు అధునాతన సదుపాయాల కల్పనలో ఎలాంటి కొరత లేకుండా చూడాలన్నారు. అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే.. రెండో విడతలో జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.రెండవ దశ నాడు-నేడు పనుల నిర్వహణలో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలన్నారు. పిల్లల్లో మానసిక వికాసం, సామాజిక స్పృహ పెంపొందించేలా ప్రతి రోజూ ప్రార్థనా సమయంలో విద్యార్థులకు సూక్తులు, వార్త విశేషాలు, జనరల్ నాలెడ్జ్ అంశాలను చదివి వినిపించాలన్నారు. అంతే కాకుండా 6లో


అసాంఘిక కార్య కలాపాలపై ఉక్కు పాదం

నేర సమీక్షలో ఎస్పీ ..8లో


# బీసీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ

## పిల్లలతో భోజనం వడ్డించవద్దు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందులలో ఉన్న మహాత్మ జ్యోతిరావ్ పూలే బీసీ గురుకుల పాఠశాలను శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేసారు. సహచర విద్యార్థినులతోనే పిల్లలకు భోజనము వడ్డించటం చూసి ఇది పద్ధతి కాదు, సంబం ధిత సిబ్బందితో వడ్డించాలని సిబ్బందిని ఆదేశించారు.అవసరమైతే టీచర్లు వడ్డించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులను మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విచారించారు. విద్యార్థినులు టీచర్లు పాఠశాల అసౌకర్యంగా ఉందని, త్వరి తగతిన తొండూరులో వున్న భవనాలను పూర్తిచేయించాలని భూమిరెడ్డిని కోరారు. ఇటీవలనే మంత్రి సవితమ్మ దృష్టికి విషయాన్ని తీసుకుపోవడం జరిగిందని వచ్చే జూన్ కల్లా పనులు పూర్తి చేసి స్కూల్‌ను తొండూరుకు మారుస్తామని మంత్రి హామీ ఇచ్చారని అయన తెలిపారు .హాస్టల్ గదులను, టాయిలెట్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.తమ వేతన 2లో

# పరివాహన్ సేవలను సద్వినియోగం చేసుకోండి

## ఈ ప్రగతి సేవలు ఇక నుంచి బంద్ ... రోజు వాహన తనీఖీలు

### జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి ప్రసాద్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఈ ప్రగతి సేవలు ఇక నుంచి బంద్ అయ్యాయని ప్రస్తుతం పరివాహన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి ప్రసాద్ పేర్కొ న్నారు. మంగళవారం నాడు జిల్లా ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు పరివాహన్ వెబ్ సైట్‌లోకి వెళ్లి తమ వాహనాలకు రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులు చేసుకున్నట్లయితే జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారులు వాటిని పరిశీలించి రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. గతంలో ఈ ప్రగతి సేవలు ఉండేవని ప్రస్తుతం ఆ సేవలను నిలుపుదల చేసి పరివాహన్ సేవలను అందుబాటులోకి తేవడం జరి గిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవ్వరికైనా సమాచారం తెలియక పోయినట్లయితే ఆర్టిఓ కార్యాలయంలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. సిబ్బందికి సమాచారం అడిగితే వాళ్లు పూర్తి సమాచారం తెలుపుతారని సూచించారు. వాహనదారులు ఇబ్బందులు అధికమిం చేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఇకపోతే నవంబర్ నెలకు సంబంధించి ఆక్రమంగా తిరిగే వాహనాలకు వేసే పన్నులు 87 లక్షలు టార్గెట్ ఉండగా అందులో 79 లక్షలను పన్నుల రూపంలో వసూలు చేసి 91 శాతం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పన్నులు వసూలు చేయడంలో ప్రతిభ చూపిన మదనపల్లె ఎంవిఐ దినేష్ చంద్ర, రాజంపేట ఎంవిఐ వినోద్ కుమార్, రాయచోటి ఎంవిఐ అరుణ్ కుమార్లను ఆయన అభినందించారు. అదే విధంగా ప్రతి రోజు వాహనాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి వాహన దారులు తమ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లను వాహనంలో ఉంచుకోవాలన్నారు. ఒకవేళ వాహనానికి జరిమానా విధించ నట్లయితే సరైన సమ యంలో చెల్లించాలన్నారు. గత నెలలో రోడ్డు భద్రత 4లో

## వర్షానికి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్



కలసపాడు, మేజర్న్యూస్ : కలసపాడు మండలంలోని రాజుపాలెం గ్రామంలోని వర్షాల వలన దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ ఆయన మాట్లాడుతూ వరి పంట 15-20 రోజుల తర్వాత కోతకు వచ్చే పంటకు నష్టం కలగలేదు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలో మాత్రమే నష్టం గమనించడం జరిగింది. మండలంలో కురిసిన వర్షాల వలన దాదాపు 35 ఎకరములలో వారి పంట దెబ్బ తిన్నట్లు ప్రాథమిక అంచనా నివేదిక ఉన్నత అధికారులకు పంపించడం జరిగింది. అని వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ తెలిపారు.

## చిరు వ్యాపారులకు న్యాయం చేయండి:అఖిల పక్షానేతలు



యర్రగుంట్ల, మేజర్న్యూస్ : నాలుగు రోడ్ల కూడలిలోని తోపుడు బండ్లపై పూలు, పండ్లు అంగళ్ళవారికి న్యాయం చేయాలని అఖిలపక్ష నేతలు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శేషఫణి కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తోపుడు బండ్లు పూలు పండ్ల వారికి పరిశీలన చేసి వారికి న్యాయం చేస్తామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ శేషఫణి మాట్లాడుతూ నాలుగు రోడ్లలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండటం వలన సరియైన పద్ధతులు లేక వాహనాలు పోలేక ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. కూడలిలో విస్తీర్ణం పెంపుదల చేసి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని తద్వారా ప్రమాదాలు నివారించవచ్చని కూడలి వెడల్పు చేస్తున్నామని అన్నారు. పూలు పండ్లు, అంగళ్ళవారికి నష్టం కలిగించే ఉద్దేశం లేదని వారికి న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి. సుబ్బారెడ్డి, సిపిఎం నాయకులు అన్వేష్, మాజీ విఆర్ఓ మల్లు వెంకటస్వామి రెడ్డిలతో పాటు పూలు, పండ్లు అంగళ్ళ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## విభజన చట్టం ప్రకారం కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

**ఆర్పిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసి పాములేటి**



జమ్మలమడుగు రూరల్, మెజర్న్యూస్: విభజన చట్టం ప్రకారం కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆర్పిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కేసి పాములేటి కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పాములేటి స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం కడపలోనే స్టీల్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి ఆయన అన్నారు. ఆయన మాటలకు బదులిస్తూ కేంద్ర మంత్రి కుమారస్వామి ఒకవేళ ప్రతిపాదన వస్తే దీన్ని పరిశీలిస్తామని ఆయన బదులుచ్చారు. ఆయన మాటల్లో స్టీల్ ప్లాంట్ గురించి ఆలోచన లేదు అన్నట్లుగా ఆయన చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో నిరుద్యోగులకు ఎంతో ఉపాధి అవకాశాలు వస్తాయని కడప లో ఉన్న ప్రజలందరూ బాగుపడతారని కావున తప్పక కడపలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిపిఎస్ జమ్మలమడుగు అధ్యక్షులు ధారా కిరణ్ పాల్గొన్నారు.

## వెంకటయ్యనగర్ సచివాలయాలను తనిఖీ చేసిన కమీషనర్ వి.వి.నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్యనగర్ సచివాలయాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి సంబంధించిన మూవ్మెంట్ రిజిస్టర్ ,హాజరు పట్టిక, కంప్లైంట్ రిజిస్టర్ ,కుళాయి కనెక్షన్లు రెగ్యులరైజ్ రిజిస్టర్ ఇంటి పన్నులు వసూళ్లురిజిస్టర్,హౌసింగ్ 2.0 అప్లికేషన్స్ వంటివి తనఖీ చేశారు. సచివాలయానికి వచ్చిన ప్రజలను సిబ్బంది పనితీరు గురించి తెలుసుకున్నారు.అనంతరం సిబ్బందికి సచివాలయ పరిధిలో ఉత్సవ సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు అనంతరం సచివాలయ సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

## తుఫానుకు నేలకు ఒరిగిన వరి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల, మేజర్న్యూస్: లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో ఫెంగల్ తుఫాను ప్రభావంతో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి పార్నపల్లి గ్రామంలో వరి పంటను మండల వ్యవసాయ అధికారి రమేష్ స్థానిక రైతులతో కలిసి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ సోమవారం కురిసిన వర్షానికి పార్నపల్లి గ్రామంలో దాదాపుగా 120 ఎకరాలలో వరి పంట నెలవారీందని ఇదే విషయాన్ని ఉన్నతధికారులకు ప్రాథమిక పంట నష్ట నివేదికను సమర్పించినట్లు వివరించారు.అదేవిదంగా రైతులు అప్రమత్తంగా ఉంటు పంటలను కాపాడుకోవాలని ముఖ్యంగా పొలాలలో నీరు నిలవకుండా కాలువలు ఏర్పాటు చేసుకొని నీటిని బయటికి పంపించాలని తెలియజేసారు.వరి పంట కోసి ఉంటే ధాన్యం తడవకుండా టార్పలిన్ పట్టలు కప్పి భద్రపరుచుకోవాలని ఒకవేళ ధాన్యం వర్షానికి తడిసినట్లయితే మొలకలు రాకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని రైతులు ఏప్పటికపుడు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని రైతులకు తెలియజేశారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం




మైదుకూరు,మేజర్న్యూస్:మైదుకూరు మండలంలోని కృష్ణాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు ఈరోజు పాల్గొనడం జరి గింది వ్యవసాయ శాఖ నుండి రబీ సీజన్లో వేసిన పంటలకు. ఈ పంట ద్వారా నమోదు చేసుకోవాలి, జొన్న మినుము మొక్కజొన్న పంటలకు ఫసల్ బీమా ద్వారా ప్రీమియం డిసెంబర్ 15వ తేదీ లోపల చెల్లించాలి అని తెలియజేయడమైనది ఉద్యాన శాఖ ద్వారా రైతులు మల్చింగ్ షీట్లు డ్రిప్పు స్ప్రింగ్లర్లకు అప్లై చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది ఆయిల్ ఫామ్ సాగు గురించి కొండారెడ్డి గారు వివరాలన్నింటిని రైతులకు తెలియ జేయడమైనది ఆయిల్ పాము సాగు తర్వాత వచ్చినటువంటి పంటను కంపెనీ వారు మాత్రమే కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లిస్తారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసల లక్ష్మీ ప్రసన్న ఆయిల్ పామ్ అధికారి కొండారెడ్డి వీఏ ఏ.దేవి ప్రియ రైతులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ

(మొదటి పేజీ తరువాయి)



సమస్యలను పరిష్కరించాలని టీచర్లు కోరగా మంత్రి లోకేష్ దృష్టికి అన్ని సమస్యలను తీసుకుపోయామని వచ్చే మార్చిలో అన్ని ఆర్థికప రమైన సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారని అయన వారికి తెలిపారు. .పిల్లలను మీ కుటుంబ సభ్యులుగా చూసుకోవాలని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని అయన టీచర్లకు సూచించారు.

## ప్రతి సమస్యను వైఎస్ కుటుంబానికి ఆపాదించడం కూటమి ప్రభుత్వానికి సబబు కాదు

**వైఎస్ అవినాష్ రెడ్డి పైన బురద చల్లడం దుర్మార్గమైన చర్య**
**కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ**
**- మునిసిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్**



పులివెందుల మేజర్ న్యూస్ : రాష్ట్రం లో ఎక్కడ ఏ సమస్య జరిగిన వైఎస్ కుటుంబ%శీ% పై నింద వేయడం కూటమి ప్రభుత్వానికి పరిపాటి గా మారింది అని, ఎక్కడో సత్యసాయి జిల్లా లో జరిగిన సంఘటన ను తీసుకొచ్చి వైఎస్ అవినాష్ రెడ్డి పైన బురద చల్లడం దుర్మార్గమైన చర్య అని, గత 20 సంవత్సరాలు గా వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిత్వం గురించి చాలా బాగా తెలుసు అని, ఆయన అటువంటి కార్యక్రమాలు పోత్సహించడు అని, అసలు సాయి అనే వ్యక్తి ఎవ్వరో కూడా మాకు తెలియదు అని , ఇంతకు మునుపు కూడా వైఎస్ మనోహర్ రెడ్డి గారి పైన చంద్ర బాబు నాయుడు దగ్గర కంప్లయింట్ చేసినట్లు ఆరోపణలు చేశారు ఇంతవరకు నిరూపించలేక పోయారు అని,ఏదైనా పత్రికల్లో వార్త రాసే ముందు నిజానిజాలు తెలుసుకొని రాయాలని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చ లేక ప్రభుత్వాన్ని నడపలేక ప్రజలను మభ్య పెట్టడానికి రోజుకో డ్రామా ఆడుతూ డైవర్షన్ రాజకీయాలు చేస్తోంది అని ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర లోనే ఉంది అని పత్రిక ప్రకటన లో తెలియచేశారు.

## హీరో అల్లు అర్జున్‌ని కలిసిన అరికెల పవన్



రామసముద్రం మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం రామసముద్రం మండలం అరికెల గ్రామానికి చెందిన చిత్తూరు జిల్లా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు వీరనాల పవన్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని హైదరాబాద్ లోని తన స్వగృహంలో కలిసి పుష్ప-2 ప్రపంచస్థాయిలో భారీ విజయాన్ని సాధించ భోతోందని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజక వర్గం పుల్లంపేట పట్టణంలో విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఎస్‌బివిడి సభా ప్రాంగణమునందు ప్రపంచ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సంఘ అధ్యక్షుడు సుబ్బనరసారెడ్డి అధ్యక్షతన ఎంఈఓ తిరుమలరావు చేతులమీదుగా కేక్ కట్ వేడుకలు జరుపు కున్నారు. విద్యాశాకాధికారి తిరుమలరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతు లు మనోధైర్యంతో ముందుకు సాగాలని ఎప్పుడూ ధైర్యాన్ని కోల్పోకూడదని ఆయన వారికి సూచించారు. అవకాశం వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన కోరారు. సంఘం అధ్యక్షుడు మల్లు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ ప్రతిభావంతులు స్వశక్తితో జీవనం సాగిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. రాజంపేట డిసెంబర్ 12వ తేదీ నిర్వహించేటువంటి ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి జయశ్రీ, మండల విద్యాశాఖ అధి కారి తిరుమలరావును ఆహ్వానించనున్నట్లు, తెలిపారు. కార్యక్రమంలో ఎస్ బిఐడి సభా కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ, పుల్లంపేట ఉపాధ్యక్షుడు వాహిద్, కోశాధికారి నరసింహులు, సభ్యులు ఆనంద్, శ్రీనివాసులు, జ్యోతిశ్వర్ నాయు డు, బాలాజీ సంఘ వాలంటీర్ మురళి, రాజంపేట ఉపాధ్యక్షుడు ఖాదర్ భాషా సెక్రటరీ వెంకట ప్రసాద్, షమ్మీ, సుబ్రహ్మణ్యం రాజు, శివ పాల్గొన్నారు

## పొలం పిలుస్తోంది కార్యక్రమం




సుండుపల్లి మేజర్ న్యూస్ మంగళవారం పి.ఎన్. కాల్వ, మడితాడు 2 ఆర్.ఎస్.కె పరిధిలోని బెస్త పల్లి జి. కే.రాచపల్లి గ్రామం లో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించడం జరిగి నది. కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ తరపున రైతు సోదరులకు మండల వ్యవసాయ అధికారి వివరిస్తూ ఈ రబి సీజన్ సంబంధించి క్రాప్ ఇన్సూరెన్స్ కోసం ప్రతి ఒక్క రైతు సోదరులు కూడా ప్రీమియం అనేది చెల్లించుకోవాలి. వరికి 126, వేరుశనగ 96, టమోటా 1600, ఒక ఎకరమునకు ప్రీమియం కట్టవలెను. నోటిపై అయినా వరి వేరు శనగ, టమోటా ఈ పంటలకు రైతు సోదరులు కచ్చితంగా ప్రీమి యం చెల్లించి, పీ.ఎం. ఎఫ్‌బి.వై పథకం కింద అర్హులయితారని తెలియ జేయడం జరిగినది. ఈ రబీ సీజన్లో కచ్చితంగా ఈ పంట నమోదు కూడా రైతు సోద రులు చేయించుకోవాలని తెలియపరచడం జరిగినది. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ మామిడి తోటలో చేపట్టవలసిన యాజమాన్య చర్యల గురించి ఉద్యానవన శాఖ అధికారి తెలియపరచడం జరిగినది ముఖ్యంగా తేనె మంచి పురుగు దాని ఉధృతిని గమనించి దాని నివారణ చర్యలు చేపట్టా లని రైతు సోదరులకు తెలియపరచడం జరిగినది. ఏపీఎంఐపి శాఖ తరపున ఆయా శాఖలో అమలవుతున్న వివిధ పథకాల గురించి కూడా ఆ శాఖ అధికారి వివరించి చెప్పడం జరిగినది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మహబూబ్ బాషా, ఉద్యానవన శాఖ అధికారి వనితాబాయి, ఏపీఎంఐపీ అధికారి వినోద్, ఆర్. ఎస్. కే సిబ్బంది ఓబులేసు, రామకృష్ణ, ఏ.పీ సీ.యన్ ఎఫ్ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## వయోజనులకు చదువు చెప్పడంపై శిక్షణ కార్యక్రమం




చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండెం మండలం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ వయోజన విద్యా కార్యక్రమం పైన అంగనవాడి టీచర్లు మరియు వెలుగు నుండి సీసీలు, వివోఏలు, అంగన్వాడి సూపర్వైజర్ల వారికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈ శిక్షణ యందు మన ఆచార్య వ్యవహారాలు, పరిశుభ్రత, ఆరోగ్యం, ఎన్నికలు, మన బాధ్యత, గణితం, ప్రభుత్వ చట్టాలు, మా ఇంటి మహాలక్ష్మి , డిజిటల్ అక్షరాస్యత పాటు మన సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలను గురించి వివరించడం జరిగినది. వీటితో పాటుగా వాలంటీర్స్ వయోజనులకు ఏ విధంగా చదువు చెప్పాలి వాలంటీర్స్ బాధ్యతలు గురించి వివరించడం జరిగినది. చిన్నమండెం మండలంలో 38 వాలంటీర్స్ కేంద్రాలు గలవు. దాదాపుగా 380 మంది నిరక్షరాశులను గుర్తించడం జరిగినది. వీరికి మూడు నెలల పాటు రాత్రిపూట చదువు నేర్పించడం జరుగుతుంది. నేటి సమాజంలో జరుగుతున్న ఏటీఎం, బ్యాంకుల యందు ,మనం ఉపయోగించుచున్న వస్తువుల వినియోగంలో యందు, మన సెల్ ఫోన్ నందు వచ్చు మెసేజ్ ల వలన జరుగు మోసాల గురించి చర్చించడం జరిగింది.

## ఎండియు వాహనంకు భద్రత ఉండదా!

### కంప, పిచ్చి చెట్ల మధ్యలో ఎండియు వాహనం



చిట్వేలి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండ లం ఎండియు వాహనాల పైన ఆజమాయేషి చేసే అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అం చనా వేయవచ్చు ప్రభుత్వ ఆశయం ఎలాంటిది అయినప్పటికీ కూడా ప్రభుత్వ ఆశయాలను పాటించవల సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరించడం తీవ్ర విమర్శలకు తావి స్తోంది మాలే మారు పురం పంచాయతీ సచివాలయ పరిధిలో బియ్యం పంపిణీ చేసే వాహనం ఎక్కడో గ్రామీణ ప్రాంతంలో ఓ మూలలో చెట్ల మధ్య వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ పాడయి పోతుంటే అధికారులు నిమ్మకు నీరు తినట్లు వ్యవహరించడం ఎంత వరకు సమంజసం అని మండల ప్రజలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ ఆస్తికి భద్రత ఉండదా ప్రభు త్వంలో పనిచేసే సిబ్బంది ఆస్తులను కాపాడవలసిన అవసరం లేదా ఇంతటి నిర్లక్ష్యం ఎందుకు అని ప్రజా స్వామ్యవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్షణమే ఎండియు వాహనాన్ని సంబంధిత అధికారులు తమ ఆ దినములో తమ పర్యవేక్షణలో ఉంచుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు పౌరసరఫరాల శాఖ అధికారుల ఎంపీడీవో రెవెన్యూ శాఖల నిర్లక్ష్యం ప్రస్ఫుటం గా కనబడుతుంది.

## నిజమైన రైతుకు ఓటు హక్కు కల్పించండి



పుల్లంపేట, మేజర్ న్యూస్ నీటి సంఘాల ఎన్నికలలో నిజమైన రైతుకు ఓటు హక్కు కల్పించాలని వత్తలూరు ఉప సర్పం చ్ మూరి శంకర్ రెడ్డి అధికారులను కోరారు. నీటి సంఘాల ఎలక్షన్ సంబంధించి 2009లో జరిగిన ఓటర్ లిస్టు 2015లో జరిగిన ఓటర్ లిస్టు ప్రస్తుతం 2024లో జరుగు తున్న ఓటర్ లిస్టు ఒకే పేర్లు ఉన్నా యనీ, చాలామంది రైతులు భూము లు అమ్మిన వారివి, చనిపోయిన వారివి ఓటర్లుగా ఉన్నందున రైతు సంఘాల నాయకులకు ఓటు హక్కు ఉందని, నిజమైన రైతుకు ఓటు హక్కు లేదనీ, ప్రభుత్వమే రైతుకు ఇచ్చిన హక్కు ఓటు అని, కావున భూములు 15 సంవత్సరముల క్రితం అమ్ముకున్న రైతుల పేర్లు కూడా ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలని, కావున సదరు ఓటర్ లిస్ట్ అధికారులు గమనించి నిజమైన రైతుల ఓట్లతో ఎన్నికలు జరిపించాలని ఉప సర్పంచ్ మూరి శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పెరటీ తోటలు పెంచుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం




పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలంలో పివిజి పల్లి రైతు సేవా కేంద్రం నందు అనంతయ్యగారిపల్లిలో పొలం పిలుస్తోంది కార్య క్రమంలో జిల్లా వనరుల కేంద్రం నుంచి రామకృష్ణ రాజు మరియు సుచిత్ర మామిడి నిమ్మ పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పకృతి వ్యవసాయం చేయాలి రభి సీజన్లో పంటలు పెట్టుకోవడం ఈ పంట నమోదు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా చేయించుకోవాలని వివరించడం జరిగింది. పకృతి వ్యవసాయ ఇంచార్జి పి. మస్తాన్ మాట్లాడుతూ సంఘంలోనే ప్రతి మహిళా కూడా వారింటి సరిపడ కూరగాయలను వారి పెరటీ తోటలోనే పెంచుకొని ఆ కూరగాయల తినడం వలన ఆరోగ్యాని కాపాడుకోవచ్చు. పకృతి వ్యవసాయం లో ఘన జీవామృతం, ద్రవా జీవామృతం , నీమాస్త్రం పొలాల్లో వాడడం వలన అధిక దిగుబడి రావడం జరుగుతుంది. ఏపీఎంఐపి యస్.నజీర్ మాట్లాడుతూ ఫిల్టర్ ఎలా క్లీన్ చేయాలో ఏ విధంగా మనం ఎరువులను పిచికారి చేయాలనో వివరించడం జరిగింది. వెటర్నరీ అసిస్టెంట్ నాగేంద్ర మాట్లాడుతూ పశువుల కు నట్టల నివారణ మందులను సరఫరా చేస్తున్నారని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ పశువులు ఉన్నవారు ఉపయోగించుకోవాలని చెప్పడం జరిగింది. పకృతి వ్యవసాయ సిబ్బంది మీ ప్రభాకర్ జీవామృతం ఎలా చేసుకోవాలో డెమో చేసి రైతులకు డ్వాక్రా సంఘంలోని మహిళలందరికీ వివోఏ పద్మ పర్యవేక్షణలో చేయించడం జరిగింది.రైతు సేవ కేంద్రం సిబ్బంది దిలీప్ కుమార్ మాట్లా డుతూ ఈ పంట నమోదు రబిలో చేయించుకోవాలని వివరించారు. కార్య క్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బి ప్రభాకర్, ఇంద్రజ, సునీతా దేవి రైతులు పాల్గొనడం జరిగింది.

## మహిళలు సమాజంపై అవగాహన కలిగి ఉండాలి

### ఎంపీడీవో జయశ్రీ




పుల్లంపేట, మేజర్ న్యూస్ మహిళలు సమా జంపై అవగాహన కలిగి ఉండాలని పుల్లంపేట ఎంపీ డీవో జయశ్రీ తెలియ జేశారు. మంగళవారం పు ల్లం పేట మండలం మం డల పరిషత్ కార్యాలయం నందు ఉల్లాస్ కార్య క్రమంపై వెలుగు సిబ్బందికి ఐసిడిఎస్ సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశ్రీ మాట్లాడుతూ సమాజంలోని మహిళ లం దరూ ముఖ్యంగా ఆర్థిక అక్షరాస్యతను, సాంకేతిక అక్షరాస్యతను న్యాయ పర మైన అంశాలకు సంబంధించిన అవగాహనను కలిగి ఉండేటట్లు అందరికీ అవ గాహన కల్పించాలని సూచించడం జరిగినది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూప ర్వైజర్లు, వెలుగు ఏపీఎం విస్తరణ అధికారి కే. ముత్తయ్య , డిజిటల్ అసిస్టెంట్ నారాయణ, మహాలక్ష్మి జిఎం ఎస్.కె కొత్తపేట పాల్గొనడం జరిగినది.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### కడప డియస్పీ వెంకటేశ్వర్లు



సిద్ధవటం మేజర్ న్యూస్ అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కడప డియస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మంగళ వారం సిద్దవటం పోలీస్టేషన్ను డి.ఎస్.పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి గొడవలకు పాల్పడినా, ఇసుకఅక్రమ రవాణా, ఎర్ర చందనం అక్రమ రవా ణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు గొడవలు, గంజాయి, బెల్టు షాపులను నిర్వహించినా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమం లో ఎస్ఐలు చిరంజీవి, శివప్రసాద్ పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి: కలెక్టర్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వ శాఖలన్ని పటిష్టమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో త్వరలో ముఖ్యమంత్రి నిర్వహించనున్న కలెక్టర్ల సమావేశానికి సంబంధించి అన్నమయ్య జిల్లాకు సంబంధించిన ప్రాధాన్యతలు, రూపొందించాల్సిన ప్రణాళికలు, చేపట్టాల్సిన చర్యలపై ఆయా శాఖలు సమర్పించిన నివేదికలపై కలెక్టర్ సమావేశం నిర్వహించి శాఖల వారీగా ఇండికేటర్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని, వాటిని అర్థం చేసుకొని జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇచ్చిన లక్ష్యం ఎంత, సాధించింది ఎంత, ఎక్కడ వెనుక పడ్డాం, అందుకు గల కారణాలు, లక్ష్య సాధనలో ఏర్పడుతున్న సమస్యలు, వాటిని అధిగమించి ప్రగతి సాధనకు తీసు కోవలసిన చర్యలు, చేపట్టాల్సిన పనులు, ఆదాయం పెంచే మార్గాలు తది తరాలపై స్పష్టమైన సమగ్ర ప్రణాళికలతో నివేదికలను తయారు చేయాలన్నారు. గత కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. త్వరలో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో మరో కలెక్టర్ల సదస్సు నిర్వహించబడుతుందని దీనికి అనుగుణంగా నిర్దేశించిన లక్ష్యాలను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సిపిఓ వెంకట పెద్దయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి తగు చర్యలు

### డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రామాపురం మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నీటి సమస్య ల్యాబ్‌లో పరికరాల సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందని పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం మీపై ఉందన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## త్రాగునీటికి విద్యుత్ అగచాట్లు పరిష్కరించిన సర్పంచి, ఉప సర్పంచి



రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు మండలంలో కే బుడుగుంట పల్లె పంచాయతీ పరిధిలోని సమతా నగర్ సమీపంలో భారీ వర్షానికి విద్యుత్ పోల్ పడిపోవడంతో కరెంటు లేక త్రాగునీటికి గ్రామస్తులు ఇక్కట్లకు పడుతున్న సందర్భంలో ఎట్టకేలకు గ్రామ సర్పంచి దార్ల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ యజ్ఞం చంద్రశేఖర్ లు హుటా హుటిన గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ట్రాక్టర్లతో త్రాగునీటి సమకూర్చి సమస్యను పరిష్కరించారు. భారీ వర్షంలో ఇక్కట్లు పడుతున్న సందర్భంలో దయార్ధ హృదయముతో త్రాగునీటిని గ్రామస్తులు కు అందజేయడం ఎంతో అభినందినీయమని గ్రామస్తులు కొనియాడారు.

## అభివృద్ధి పనులతో మారనున్న రూపురేఖలు

### నిధులు మంజూరు చేయాలని మంత్రులను కోరిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంగళవారం మంత్రి మండిపల్లి సంప్రసాద్ రెడ్డి ఆయా శాఖల మంత్రులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం ద్వారా గాలి వీడు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, రామాపురం లోని గ్రామీణ ప్రాంతాలకు శుద్ధి చేసిన నీటిని అందించేందుకు 8.90 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను లేఖలో కోరారు. రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా విద్యుత్ అవసరాల కోసం 33/11 కె.వి సామర్థ్యం కలిగిన 10 విద్యుత్ ఉప కేంద్రాలను మంజూరు చేయాలని, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను, రాయచోటి నియోజక వర్గంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా 40 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం ద్వారా ఆలయాల పునర్నిర్మాణానికి టీటీడీ నిధులు మంజూరు చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, లక్కిరెడ్డిపల్లి మండలంలో మైనార్టీ సంక్షేమంలో భాగంగా షాది ఖానా నిర్మాణం కోసం 2.5 కొట్ల రూపాయలను రాయచోటిలో మరో 2.5 కోట్ల రూపాయలు వెరసి 5 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని మైనార్టీ న్యాయశాఖ మంత్రి మహ్మద్ ఫరూక్‌ను, రామా పురం మండలం గువ్వలచెరువు వద్ద పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ఏర్పాటు చేయా లని హెూంశాఖ మంత్రి అనితను కోరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం రూపు రేఖలు మార్చాలనే ఒక దృఢ సంకల్పంతో వివిధ అభివృద్ధికి పనులకు బాటలు వేస్తున్నామ న్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఒక మంచి గుర్తింపు తీసుకురావడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే జహాపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### తెలుగుదేశం నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : గత ఐదేళ్లు వైసిపి పాలనలో రాష్ట్రం అవినీతిలో కూరుకుపోయి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి 30 ఏళ్ల వెనక్కి పోయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే ప్రజాస్వామ్య విలువలతో రాష్ట్రంలో పాలన సాగుతోందని మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల వైసిపి ఇన్చార్జ్ నిసార్ అహ్మదుపై నిప్పులు చెరిగారు.మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పోతబోలు సుధాకర్, ముసలికుంట నాగయ్య,చల్లా నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్వో అవినీతిపై వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపించాలని తెలుగుదేశం శాసనసభ్యులు షాజహాన్ బాషా జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తే, మదనపల్లి తహశీల్దారుకు వత్తాసు పలుకుతూ వైసిపి నాయకులు మదనపల్లి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషాపై అర్థరహిత విమర్శలు చేస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో సంగం శ్రీనివాసులు,రాటకొండ మధుబాబు,టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు మహర్షి,జెసిబి మధు,షంషీర్,నాగూర్ వలి, షంషీర్, గిరీష్, జివి నాయుడు,తమ్మిశెట్టి రామ కృష్ణ, రెడ్డి రాయల్స్ జాఫరున్ని షా,రెడ్డి భూ,హసీనా,కురవంక ఉప సర్పంచ్ భారతి,నవీన్ చౌదరి,రైస్ మిల్ శశికుమార్, బాలమాలి శేఖర్, దుబ్బిగాళ్ల భాస్కర్,మంజునాథ్ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చాటిన నందలూరు పోలీసులు



నందలూరు మేజర్ న్యూస్: ఉమ్మడి కడపజిల్లా స్థాయిలో నిర్వహించిన పోలీస్ జేమ్స్‌లో నందలూరు మండలంలో పని చేస్తున్న కానిస్టేబులు రాఘవేంద్ర వర్మ తన ప్రతిభ కనబరచడం జరిగింది. జిల్లా స్థాయిలో నిర్వహించిన బ్యాడ్మింటన్‌లో సింగిల్స్, డబుల్స్‌లో మొదటి స్థానంలో నిలబడడం జరిగింది. అథ్లెటిక్స్‌లో దిలీప్ చక్కటి ప్రతిభలో బహుమతిని అందుకున్నారు. జిల్లా ఎస్పీ నుండి ప్రత్యేక బహుమతులు కూడా అందు కోవడం జరిగింది. వీరు సాధించిన విజయానికి నందలూరు ఎస్ఐ. వెంకటేశ్వర్లు, ఎఎస్ఐలు సుబ్బరాయుడు, శంకర్‌నాయక్ అభినందించారు. నిత్యం పని ఒత్తిడి ఉన్నప్పటికీ వాటిని అధికమించి జిల్లా స్థాయిలో నిర్వ హించిన పోలీస్ క్రీడా పోటీల నందు విజయం సాధించడం అనేది చిన్న విషయం కాదని ఎస్ఐ తెలిపారు.

## రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: ఈనెల 6 నుండి జిల్లాలో జరగబోయే రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని విసి హాల్ నుండి సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, మండల తాసిల్దార్లతో రెవిన్యూ సదస్సులు, సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు, ముఖ్య మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన అర్జీలు, పిజిఆర్ఎస్ అర్జీలు, నీటి పన్నుకు సంబంధించిన డేటా, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 06 నుండి జనవరి 08 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఏ తేదీలలో ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వ హించ బోతున్నారు ముందుగా ప్రకటనల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. మంత్రిని, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి, సమన్వయంతో సదస్సులను నిర్వహించాలని ఆదేశించారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన అర్జీలు, పిజిఆర్ఎస్ అర్జీలపై సమీక్షిస్తూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. నీటి పన్నుకు సంబంధించిన డేటా పై సమీక్షిస్తూ చాలా మండలాలలో డేటా ఎంట్రీ పూర్తి కాలేదని, వీఆర్వోలకు సరైన శిక్షణ ఇప్పించి ఈ పనిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫ్రీ హెూల్డ్ భూముల రీ వెరిఫికేషన్ నివేదికలను వెబ్సైటులో అప్లోడ్ చేసే విధానం, నీటి పన్ను మాడ్యూల్ పై నాలుగవ తారీఖున వీఆర్వోలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని డిఆర్ఓను ఆదేశించారు. సర్వే రాళ్లపై బొమ్మల తొలగింపు కార్యక్రమాన్ని ఎటువంటి లోపాలు లేకుండా బొమ్మల తొలగింపు జరగాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్‌రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## పరివాహన్ సేవలను సద్వినియోగం చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వారోత్సవాలు నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రత నియవ నిబంధనలను వివరించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు హెల్మేట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా వ్యాప్తంగా 64 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని వీటిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుంద న్నారు. జిల్లా రోడ్డు భద్రత ఏజెన్సీని ఏర్పాటు చేసి అందులో అధికారులను నియమించి ప్రమాదాలు జరిగిన వెంటనే అధికారులు అక్కడికి వెళ్లి ఆదుకోవడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌ను ఇక నుంచి కార్డు రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో పేపరులో ఇచ్చే వారని ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే కార్డు రూపంలో డ్రైవింగ్ లైసెన్స్‌ను ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

### 25 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన బీటెక్ రవి ,జోగిరెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి సింహాద్రిపురం మండలం ఇంచార్జ్ మారిడి జోగిరెడ్డి లు అందజేశారు. వివిధ కారణాలతో ఇబ్బందులకు గురైన ఆపదలో ఉన్నవారికి అన్ని విధాలా ఎన్‌డిఏ ప్రభుత్వము అండగా ఉంటుందని బిటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులివెందుల తెలుగుదేశం కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులుకు అందజేయడం జరిగింది. మొత్తం 25 లక్షల రూపాయలు విలువైన చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యిన చెక్కులను అందచేసినా బిటెక్ రవి సోదరుడు మారెడ్డి జోగిరెడ్డి . ఈ సందర్భంగా లబ్ధిదారులు బిటెక్ రవి కి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, అజ్జుగుట్టు అమర్నాథ్ రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో భాగంగా తోపుడు పనులను తొలగించిన అధికారులు




యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మున్సిపల్ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగంగా చిరు వ్యాపారస్తుల తోపు డుబండ్లను తొలగింపు పనులను మున్సిపల్ అధికారులు చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ జీవనోపాధి పొందుతున్నాము ఎలాంటి ముంద స్తు సమాచారం లేకుండా మా బండ్లను తొలగించడం ఎంతవరకు సమంజసమని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ కమిష నర్ శేషఫణి ఆదేశాల మేరకు టౌన్ ప్లానర్స్ అధికారులు వచ్చి నాలుగు రోడ్ల కూడలిలోని చిరు వ్యాపారస్తుల తోపుడు బండ్లను తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్భంలో సంఘ టన స్థలానికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ శేషఫణితో చిరు వ్యాపారస్తులు వాదనకు దిగారు. తమకు ఉపాధి కల్పిం చడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారని తెలియజేశారు. ఉదయా =న్నే దౌర్జనంగా మా బండ్లను ఖాళీ చేపించడం దారుణం అన్నారు. మాకు ఉ పాధి కోసం మున్సిపల్ అధికారులు స్థలాన్ని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం పై మున్సిపల్ కమిషనర్ శేష ఫణి మాట్లాడుతూ ముందు ఇక్కడి నుంచి ఖాళీ చేస్తే తర్వాత ఉపాధి కల్పించి స్థలం ఏర్పాటు చేస్తామ న్నారు. ఇటీవల నాలుగు రోడ్ల కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని కూడలి లోని సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డు విస్తరణ పనులు చేస్తామని ఆయన అన్నారు. ఎటువంటి ఘర్షణ జరగకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు.

# ఉచిత ల్యాండ్ సర్వేయర్ శిక్షణకు ధరఖాస్తులకు ఆహ్వానం



పులివెందుల,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సీడప్ సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, పులివెందుల, కడప జిల్లా వారు రాష్ట్రంలలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు స్కిల్ కాలేజ్ ద్వారా "ల్యాండ్ సర్వేయర్" వృత్తి విద్యా కోర్సు నందు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్, రాకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ ఇంటర్మీడియట్ ఐటిఐ ,డిప్లొమా చదివిన అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ నందు ఎంపిక ప్రక్రియ రుగుతుంది కావున ఆసక్తి కల అభ్యర్థులు డిసెంబరు 06 వ తేదీ లోపు హజరు కాగలరు . సుమారు 120 రోజులపాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం కల్పించబడును. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వబడును అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. మరిన్ని వివరాలకు 99851 42155, 9000517637 నంబర్ల పై సంప్రదించండి.

# తాతిరెడ్డి పల్లె గ్రామ పొలాలలో చిరుత పులి



లింగాల, మేజర్ న్యూస్: లింగాల మండలం లోని తాతిరెడ్డిపల్లి సమీపాన మడుగు చేను, నేర్జంపల్లి దారి అనగా కడప డిస్టిక్ మరియు అనంతపురం బార్డర్ వద్ద చిరుత పులి,మరియు చిరుత పిల్ల కనిపించినట్టు తాతిరెడ్డి పల్లె గ్రామస్తుడైన గోపగాని మోహన్ తన సొంత పొలం వద్దకు వెళుచుండగా సాయంత్రం 4:00 టైంలో కనిపించినట్టు వాటిని వీడియో రూపంలో చిత్రీకరించినట్టు గోపగాని మోహన్ తెలిపారు.ఇది సమాచారం తెలుసుకున్న మండల తాసిల్దార్ ఈశ్వరయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, మహబూబ్ బాషా,వారి బృందం తాతిరెడ్డి పల్లె గ్రామానికి వచ్చి ఆ గ్రామ రైతులతో తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ ఆ సరిపర ప్రాంతాలలో ఎవరు కూడా పొలం పనులకు కానీ, గొర్లు,మేకలు,ఆవులు,కాపర్లకు గానీమీరు జాగ్రత్తగా ఒంటరిగా వెళ్లకుండా ఇద్దరూ లేదా ముగ్గురు తోడుగా వెళ్లి టపాసులు కానీ,డబ్బా సౌండ్ శబ్దం చేసుకుంటూ వెళ్లాలని, అలాగే చేతిలో కర్రలు పట్టుకొని వెళ్లాలనివారికి వివరించారు. అలాగే ఆ ప్రాంతంలో నిశ్శబ్దంగా వెళ్లకుండా ఏదైనా సౌండ్ చేసుకుంటూ వెళ్ళమని ఆ గ్రామస్తులకు రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికారులు వివరించారు. మరల ఏదైనా చిరుతలు కనిపిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని ఆ గ్రామ రైతులు ప్రజలతోవారు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

### గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం
### టిడిపి నాయకులకు పులివెందులంటే ఎందుకు చిన్న చూపు
### కాంగ్రెస్ పార్టీపులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలం ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, గత ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి దోషమెత్తారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన పులివెందుల మండల అద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి పట్టణంలోని జగనన్న కాలనీలో నిలిచిపోయిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇచ్చిన ఎనిమిది వేల ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోయాయని, ఇల్లు లేని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అప్పు చప్పు చేసి 35 వేలరూపాయలు చెల్లిస్తే గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణ పనులను ఈ ప్రభుత్వం కూడా పులివెందులపై చిన్న చూపు చూస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే పులివెందుల రూపురేఖలు మారుస్తామని చెప్పిన టిడిపి నాయకులు జగనన్న కాలనీలో నిలిచిపోయిన ఇండ్ల గురించి ఎందుకు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందులపై చిన్న చూపు చూడకుండా నిలిచిపోయిన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయించి పేదలకు పంపిణీ చేయాలన్నారు. పులివెందులను చిన్నచూపు చూసి జగనన్న కాలనీలో ఇళ్లను అలానే వదిలేస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసేందుకు కూడా మేము సిద్ధమన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో అభివృద్ధి శూన్యమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధి పులివెందులలో కనిపిస్తుందని అభివృద్ధి అంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటే అభివృద్ధిని అది కాంగ్రెస్ పార్టీతోనేసాధ్యమవుతుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందులను ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి పేదలకు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల మండల అద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి,నాయకులు వినోద్ కుమార్ రెడ్డి ,శంకర్ రెడ్డి, రాజారెడ్డి, అంకిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ,సాయి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అరటి పంట ఎగుమతులపై రైతులకు సూచనలు సలహాలు

### ఉద్యాన అధికారి ఎస్ఎస్వి సుభాషిణి



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఉద్యాన అధికారి వారి కార్యాలయంలో ఎస్ఎస్వి సుభాషిణి, జిల్లా ఉద్యాన అధికారి పులివెందుల వై.యస్.ఆర్ జిల్లా వారి అధ్యక్ష తన అరటి ఎగుమత్రుల పై అరటి వ్యాపారస్థులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారిణి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం అరటి పంట ఎగుమతులపై, అరటి వర్తకంపై ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని, దేశంలోను, విదేశాలలో పులివెందుల అరటికి మొక్క డిమాండ్ ఉన్నదని కానీ తదను గుణంగా పులివెందుల నుండి ఆశించినంత. ఎక్కువగా ఎగుమతులు జరగడం లేదని తెలియకీశారు. దీనికి వ్యాపారస్థులు మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన వర్షాల వలన అరటి కాయల యొక్క నాణ్యత దెబ్బతినిందని అలాగే ఇతర దేశాలలో ఆగష్టు నుండి మార్చి 10వ తేదీ వరకు అరటి కాయలను డిమాండ్ ఉంటుందని కానీ మన ప్రాంతంలో ఆ సమయంలో ఆశించినంత దిగుబది అందుబాటులో ఉండవని తెలియజేశారు. ఉద్యానఅధికారిని మాట్లాడుతు అరటిలో నాణ్యతను పెంపొందించేందుకు, సిగటోక ఆకుపచ్చ తెగులు నివారించేందుకు క్షేత్రస్థాయిలో రైతు శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని, అరుటిని ఎగుమతి చేసిందుకు పులివెందుల లో 600 ఎంటిఎస్ సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజి, 125 మీ. సామర్థ్యం గల ప్రకూటింగ్ చాంబర్లు అందు బాటులో కలవని. అరటిలో ఉపఉత్పత్తులను ప్రోత్సహించేందుకు పులివెందులలో ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టరేను కూడా ఏర్పాటు చేయడం జరిగినదని ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యకమంలో పులివెందుల ఉద్యాన అధికారి, అరటి వ్యాపారులు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరిగెత్తిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం

### జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



కడప సిటి మేజర్ న్యూస్: తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరిగెత్తి స్తుందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ డా దాసరి రవిశంకర్ తెలిపారు మంగళ వారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధాని అమరావతిలో తొలి దశ లో రూ 11,467 కోట్లతో నిర్మాణా లు పునః ప్రారంభం చేశారని చెప్పారు సీఆర్డీఏ ఆధారిత ఆమో దం శుభ పరిణామమన్నారు అంతే కాకుండా విజయ వాడ మెట్రో రైలు తొలి దశకు రూ 11,009 కోట్లు విశాఖ లో తొలి దశ పనులకు రూ 11,498 కోట్లు ఏపి మెట్రో రైలు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభుత్వానికి డీపిఆర్ లతో ప్రతి సాధించారని తెలిపారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహాయ సహకారం తో నిధులు మంజూరు చేసేందుకు ఏపి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, తమ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమం త్రి పవన్ కళ్యాణ్ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని దాసరి రవిశంకర్ పేర్కొన్నారు సిఎం, డిప్యూటీ సీఎం ల ఆద్వర్యంలో రాష్ట్రం మరింత ముందుకు పోవడమే కాకుండా ప్రగతి పథంలో పయనిస్తుందని చెప్పారు.

## కలసపాడు ఎస్సైగా ఘనా మద్దిలేటి



కలసపాడు, మేజర్న్యూస్ : కలస పాడు మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చిరంజీవిని మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేస్తూ కడప జిల్లా ఇన్చార్జి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలు జారీ చేశారు.. మైదుకూరు అర్బన్లో పనిచేస్తున్న ఘనా మద్దిలేటి ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కలసపాడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన గతంలో కలస పాడు మండల ఎస్సైగా విధులు నిర్వహించారు.

## కడప ఉక్కు కోసం రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలు చేయాలి

### సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్




కడప సిటి, మేజర్న్యూస్: ఉక్కు ప్రతిపాదనే లేదని, ప్రతిపాదన వస్తే ఆలోచిస్తామని కేంద్రమంత్రి ప్రకటన చేయడం సమంజసం కాదని సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ మంగళవారం నాడు కడపలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం కోసం ప్రతిపక్షంలో వున్నప్పుడు నిరాహార దీక్షలు చేసిన నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో టీడీపీ అండతో నడుస్తున్న బీజేపీ మీద ఒత్తిడి చేసి ఉక్కు కర్మాగారం సాధించే దిశగా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విభజన హామీలన్నింటికీ ఒక్కొక్కటిగా మంగళం పాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఏపీకి అన్యాయం చేస్తోందన్నారు. కేవలం శంఖుస్థాపనలకే పరిమితమైన రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు. విభజన హామీలకు తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం పై గట్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్కు సాధించేవరకు సీపీఎం తమ పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ పోరాటానికి ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: నాగరాజు



సింహాద్రిపురం, మేజర్న్యూస్ : సింహాద్రిపురం మండల పరిధిలోని కోవరంగుట్టపల్లె, మరియు తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో జరుగుతున్న ఆశాడే సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: నాగరాజు ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది కి ఆశా కార్య కర్తలకు తగు సూచనలు చేయడమైనది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఆశా డే కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రోగ్రాములు గురించి రివ్యూ చేయడం జరిగినది. దానిలో ముఖ్యంగా గర్భవతులు, అభా మ్యాపింగ్, ఎన్.సి.డి.సి.డి సర్వే, ఆర్.బి.ఎస్.కె చైల్డ్ హెల్త్ స్క్రీనింగ్ గురించి తగు సూచనలు చేసి, ప్రస్తుతం వర్షాలు వస్తున్నాయి కాబట్టి సిజనల్ వ్యాధులకు ప్రజలు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి అని, ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమము సక్రమముగా నిర్వహించాలని దోమకాటు కు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి అని డాక్టర్: నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి పులివెందుల డాక్టర్ ఖాజామొద్దీన్, డాక్టర్ అరిపుల్లా, డాక్టర్: స్రవంతి, డాక్టర్:ప్రతుష్య, ఏయంఓ వెంకటరెడ్డి, ఖాజా మోదీన్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సినియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్ వైజార్ రాఘువ ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ముగిసిన ఎస్పిజి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు




కలసపాడు మేజర్ న్యూస్: కడప ప్రకాశం జిల్లాల సరిహద్దులలోని కలసపాడు మండల కేంద్రం నందు తెల్ల దొరలచే 137 సంవత్సరాల క్రితం నిర్మింపబడిన పరిశుద్ధ దేవాలయాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 2,3 తేదీలలో వార్షికోత్సవాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ ఏడాది సోమవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా నంద్యాల డయాసిస్ రైట్ రెవరెండ్ను కలసపాడు పట్టణంలో పురవీధుల గుండా ఘనంగా ఊరేగింపుతో పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు( ఎస్ పీ జీ ),(సిఎస్ఐ) దేవాలయం. వరకు బాణాసంచ కాలుస్తూ ఊరేగింపుగా స్వాగతం పలికారు. ప్రశాంతమైన వాతావరణం, ప్రక్కనగలగలా ప్రవహించే ఎగువ సగిలేరు నది. నూతనంగా నిర్మించిన తెలుగుగంగ కాలువ' అక్విడేట్' సందర్శకులను యిట్టే ఆకట్టుకొనే పురాతన ఇటుక కట్టడం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ ప్రతి మానవుడు దేవుణ్ణి భక్తి భావాలతో ఆరాధించే ఈ దేవాలయమని ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతానికే తలమాణికమని , దేవుని దీవెనలు అయన కృపా మహాదైశ్వర్యంపొందాల ఈ దేవాలయం లో ప్రతి సంవత్సరము డిసెంబర్ నెల 2, 3తేదీలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరునాళ్ళు జరుగుతుంటాయని. ఈ ప్రతిష్ట పండుగకు భక్తులు, గురువులు ప్రజలు వేలాదిగా తరలిరావడం ఈ విశిష్ట ఆలయంలో జరుగుతున్న దైవప్రార్థనలు, దైవవర్తమానంలను అయన పరిశీలించి ప్రజలందరి కీ దేవుని వాక్యము ద్వార ఆశీర్వాద దీవెనలు అందించారు. దేవాలయం పాస్టరేట్ కమిటీ,సంఘ పెద్దలు,కన్వీనర్లు,ఆర్థర్ ఇన్ మన్ యూత్ ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో గత నెలరోజులగా చర్చి ప్రాంగణం నందు ఎంతో వ్యయ ప్రయాసలకోర్సి, ప్రత్యేక కృషి చేశారని. అందరూ పాల్గొని దైవకృపలో ఆత్మీయ మేలులు పొందాలని చర్చి పాస్టర్ రెవ ,రెవరెండ, రెవరెండ్ మరియు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కలసపాడు ఎస్సై చిరంజీవి గట్టి భద్రతా ఏర్పాట్లుచేసి ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ డిపార్ట్మెంట్ వారు పటిష్టంగా బందోబస్తు నిర్వహించారని వారికి వైద్య సౌకర్యం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారికి వారి సిబ్బందికి,హృదయపూర్వక అభినందనలు తెలిపుతున్నామని పాస్టర్ రెవరెండ్ డాక్టర్ సిఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## విద్యారంగంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల చే పాఠాలు, పద్యాలు, సెమినార్స్, గ్రూప్ డిస్కషన్స్ నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా వారిలో.. భయం, బిడియం దూరం అవ్వడంతో పాటు.. పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో.. డీఈవో మీనాక్షి, ఆర్ఐఓ, డివిఎవో వెంకట సుబ్బయ్య, ఇంటర్మీడియట్ ఆర్జెడీ రవి, డిడి సోషల్ వేల్ఫేర్ సరస్వతి, ఎస్సి కార్పోరేషన్ ఈడీ బ్రహ్మయ్య, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్, విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వేల్ఫేర్, విద్య, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా

### మంత్రి మనోహర్కు టీడీపీ ఎమ్మెల్సీ లేఖ



పులివెందుల, మేజర్న్యూస్ : వేంపల్లి, ముదిగుబ్బ వైసీపీ నేతలు బియ్యం అక్రమ రవాణాలో కీలకంగా ఉన్నారన్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొంటూ మిత్రమనాయుడు అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించాడని ఆరోపణ ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ రాశారు. పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని లేఖలో ఆయన పేర్కొన్నారు. పులివెందుల అనంతపురం జిల్లా సరిహద్దులలో ఉండడంతో అక్రమ రవాణాకు, బియ్యం నిల్వలకు వీలుగా ఉంటుందన్న కారణంతో స్మగ్లర్లు దీన్ని తమ స్థావరంగా మార్చుకున్నారని వివరించారు. 2019 నుంచి గత ప్రభుత్వ హయాంలో స్మగ్లింగ్ కు పాల్పడినవారే, ఇప్పుడు కూడా స్మగ్లింగ్ చేస్తున్నారని రాంగోపాల్ రెడ్డి వివరించారు. వేంపల్లి, ముదిగుబ్బ ప్రాంతానికి చెందిన వైసీపీ నేతలు ఈ అక్రమ రవాణాలో కీలకంగా ఉన్నారని చెప్పారు. ముదిగుబ్బకు చెందిన వైసీపీ నేత మిత్రమనాయుడు గత ఐదేళ్లుగా రేషన్ బియ్యం అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. ఒక్క పులివెందుల నియోజకవర్గంలోనే ఈ స్మగ్లర్ల ఆదాయం నెలకు రూ.1 కోటి వరకు ఉందని తెలిపారు. అధికార యంత్రాంగం ఈ తంతును చూసీచూడనట్టు వదిలేస్తోందని, చిన్న చిన్న కేసులతో సరిపెడుతున్నారని వివరించారు. బియ్యం అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్లను కోరారు. పులివెందుల నుంచి అనంతపురం జిల్లాకు ఉన్న సరిహద్దులో నిఘా పెంచాలని విజ్ఞప్తి చేశారు. పులివెందుల ప్రాంతంలోని రైస్ మిల్లులు, బియ్యం గోడౌన్లపై నిత్యం నిఘా ఉంచాలని, అక్రమ రవాణా గురించి తెలిసినా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాంగోపాల్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

## వెలగని వీధిలైట్లు అంధకారంలో ఎస్సీ కాలనీ

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం వేమలూరు గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీలో గత నాలుగు నెలలుగా విద్యుత్ స్తంభాలకు ఉన్న వీధిలైట్లు వెలగకపోవడంతో కాలనీవాసులు అంధకారంలో ఉంటున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యుత్ దీపాలు వెలగడం లేదని సంబంధిత సచివాలయ, విద్యుత్ సిబ్బందికి తెలిపిన కూడా ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా గత వారం రోజుల నుండి వర్షాలు పడుతుండటం వీధుల్లో చీకటిగా ఉండటంతో సాయంత్రం నుండి రాత్రి సమయాలలో వీధుల్లో తిరగాలంటే చిన్నారులు వృద్ధులు భయాందోళనకు గురవుతున్నారు వీధుల్లో రోడ్లపై విష సర్పాలు పాములు, తేళ్లు సంచరిస్తూ ఉండటంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు కాలనీలో సూర్య విలేకరి విజిట్ చేయడంతో సమస్యలు బయటపడ్డాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాలనీని విజిట్ చేసి వీధిలైట్లను మరమ్మత్తులు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు

# సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మహర్ధశ

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్

రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రాయచోటి నియోజక వర్గం లోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మహర్ధశ ప్రారంభమైంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ చొరవతో రూ.416.96లక్షల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భవనాలలోని వసతి గృహాల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారు. సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను అసలు పట్టించుకున్న పాపాన పోలేదు. వసతి గృహాలలో పరిస్థితిలు అధ్వాన్నంగా తయారయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాయచోటి నియోజకవర్గంలోని వసతి గృహాల పరిస్థితులను, వసతుల లేమిని చూసి వాటిని అభివృద్ధి చేయాలన్న సత్సంకల్పంతో ఈ విషయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి దృష్టికి మంత్రి మండిపల్లి తీసుకు వెళ్ళారు. ఈ మేరకు రాయచోటి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ భవనాలలో ఉన్న సాంఘికసంక్షేమ వసతిగృహాలలో పరిస్థితులను చక్కదిద్దేందుకు రూ.416. 96 లక్షల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. తక్షణం స్పందించి నిధులు విడుదల చేసిన ముఖ్య మంత్రికి, చొరవ చూపిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని జీకే రాచపల్లి, రాయచోటి లక్కిరెడ్డి పల్లి, చిన్నమండెం, గాలివీడు, నీలకంఠ రావు పేట, సంబేపల్లి తదితర వసతి గృహాలలోని పరిస్థితులను చక్కదిద్దడం జరుగుతుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# మండలంలో వైఎస్ఆర్సిపి భారీ ఎదురుదెబ్బ

## జనసేన తీర్థం పుచ్చుకున్న వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ అయనతో పాటు 300 కుటుంబాలు జనసేనాలో చేరిక



నందలూరు మేజర్‌న్యూస్: నందలూరు మండలం లేబాక గ్రామం లో రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త యల్ల టూరు శ్రీనివాస రాజు సమక్షంలో నందలూరు మండలం వైయస్సార్సీపి మండల కన్వీనర్ అన్నం నాగేంద్ర మూర్తి మంగళవారం జనసేన పార్టీలో చేరారు. అయనతో చుట్టూ ప్రక్కల గల ఆయన అనుచరులు దాదాపు 300 కుటుంబాలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ శ్రీనివాసరాజు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అన్నం నాగేంద్ర మూర్తి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, పోరాట పటిమ నచ్చి జనసేన పార్టీ లోకి చేరడం జరిగిందని స్థానికంగా శ్రీనివాసరాజు నాయకత్వంలో జనసేన పార్టీ కోసం కృషి చేస్తామని పవన్ కళ్యాణ్ బాటలో మేమంతా కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని తెలిపారు. శ్రీనివాసరాజు స్థానికంగా రాజంపేట నియోజకవర్గంలో జన సేన పార్టీని మరింతగా బలోపేతం చేసే దిశగా ఆయన పనితీరు అమోఘమని నేడు ఆయన సమక్షంలో పవన్ కళ్యాణ్ పార్టీలో చేరడం నాకు ఎంతో మిక్కిలి సంతోషంగా ఉందని, నాతో పాటు వైసీపీని వీడి పలువురు మాజీ సర్పంచులు, నాయకులు, యువత కలిసి నేడు జనసేన పార్టీ తీర్థం పుచ్చు కోవడం సంతోషంగా ఉందని తెలియపరుస్తూ మీ అందరికీ అన్నివేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా వారికి నమ్మకం భరోసా కల్పిస్తూ నంద లూరు మండలంలో జనసేన పార్టీని మరింతగా విస్తృతంగా అందరితో కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా పని చేస్తామన్నారు. శ్రీనివాస రాజు మాట్లాడుతూ జనసేన పార్టీ విలువలు కలిగిన పార్టీ అని అటువంటి పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో ఆయన పనితీరు ఏ విధంగా ఉందో నేడు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమేనని, అటువంటి నీతి నిజాయితీ పోరాట పటిమ కలిగిన నాయకత్వంలో మేము పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామని నేడు మీలాంటి నాయకత్వం కలిగిన వారు జనసేన పార్టీలో చేరడం మాకు ఎంతో ఆనందంగా ఉందని ముందుగా మీకు రాజం పేట జనసేన పార్టీ తరపున మీకు మీ బృందనికి పేరుపేరునా నా ప్రత్యేకమైన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఔన్నత్యం కోసం ప్రతి ఒక్కరము కలిసికట్టుగా పని చేద్దామని ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియ జేస్తూ, నందలూరు మండలం పూర్తిస్థాయిలో అభివృద్ధి బాటలో ఉండాలనేది జనసేన పార్టీ అభిమతం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను అని అన్నారు. కార్యక్రమానికి సహకరించిన జన సైనికులకు నాయ కులకు, వీర మహిళలకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞ తలు తెలియజేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రైల్వేకోడూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆలం రమేష్, నందలూరు మండల జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామ రాజు(మాజీ జడ్పీటీసీ), సమ్మెట శివప్రసాద్ (మాజీ సర్పంచ్), ఉమ్మడి కడప జిల్లా పార్టీ కార్యక్రమాల కార్యదర్శి గురువుగారి వాసు, చలపతి, వినయ్, టి.ప్రశాంత్, రాజంపేట జనసేన నాయకులు వినోద్‌వర్మ, రవి, రెడ్డయ్య, చిన్న, హరికృష్ణ, పివిఆర్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజంపేట డివిజన్‌లో ఎన్. ఎంఎంఎస్. పరీక్ష విజయవంతం



నందలూరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ పరిధిలోని మండలాల్లో ఎన్. ఎం.ఎం.ఎస్. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ నమూనా పరీక్షను విజయవంతంగా నిర్వహిం చడం జరిగిందని రాజంపేట డివిజన్ కన్వీనర్ షేక్ రౌఫ్ బాష తెలిపారు. 200 మంది విద్యార్థులు, 15 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు ఈ పరీక్షలకు హాజరు కావడం శుభపరిణామం అని తెలిపారు..ప్రభుత్వ పాఠశాలల్లో 8 వ తరగతి చదువుతున్న గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రతిభా వంతులైన విద్యార్థుల కోసం ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం వారు ఈ పరీక్ష నిర్వహిస్తారని,, యిందులో ప్రతిభ కనబరిచిన వారికి 9 వ తరగతి నుండి ఇంటర్ వరకు 4 సంవత్సరాల పాటు ఏడాది కి 12000 రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతి యిస్తుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాజంపేట డివిజన్ పరిధిలోని స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యా యులు గాడి శివశంకర రెడ్డి. రాజయ్య, ధర్మరాజునాయక్., మల్లెల. హరికృష్ణ, అబ్బు సంజీవ ప్రసాద్, షేక్ షఫీవుల్ల, పుత్తా వెంకటేశ్వర్లు, ఆనంద్. శివ రామకృష్ణ., సూరే క్రిష్ణయ్య,.వారాల శ్రీనివాసులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై నవీన్



రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు మండలంలో ఇటీవల మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్ష భావంతో వేరు సమీపంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైల్వేకోడూరు ఎస్సై నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా గత రెండు రోజులుగా ఏటి పరివాహక ప్రాంతాలలో ఉన్న వారిని అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా కొండ ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు పడటంతో ప్రవాహాలు వచ్చే ప్రమాదం ఉందని పూర్తిగా ఆ ప్రాంతాలలో ఉన్నవారు దగ్గరలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని బాధితు లందరూ వర్షం ముగిసిపోయేంతవరకు తలదాచుకోవాలని ఆయన అన్నారు. రాత్రి సమయాలలో కూడా ఈ ప్రాంతాలలో గస్తీ నిర్వహిస్తు న్నామని అన్నారు. ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ లకు తెలియజేసి రక్షణ పొందాలని ఎస్సై నవీన్ బాధిత ప్రాంతాల ప్రజలకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ, డిఎస్పి, సిఐల ఆదేశాల మేరకు ఆ ప్రాంతాలలో నిత్యం పర్యటిస్తున్నామన్నారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

పెనగలూరు, మేజర్ న్యూస్‌బీ ఈనెల 5వ తేదీ నుండి జనవరి 7వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెనగలూరు మండల రెవెన్యూ అధికారులు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, రెవిన్యూ శాఖ ఆదేశముల మేరకు పెనగళూరు మండలము లో 05.12.2024 నుండి 07.01.2025 వరకు ప్రతి రెవిన్యూ గ్రామములో రెవిన్యూ సదస్సులు ఉంటాయని, కావున ప్రజలు వారికి సంబంధించిన భూ సమస్యలపై వారి గ్రామములో నిర్వహించు సమయములో అర్జీలను స్వీకరించి పరిష్కరించే విధముగా చర్యలు తీసుకుంటామని,కావున మండలంలోని ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకొనవాల్సినదిగా పెనగలూరు మండల తాహాసిల్దార్ తెలియజేశారు.

# బిజెపిని సంస్థాగతంగా పటిష్టంగా తయారు చేద్దాం

## రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయ ప్రాంగణం లో మంగళవారం రాజంపేట పార్లమెంట్ బిజెపి జిల్లా అధ్య క్షులు సాయి లోకేష్ అధ్యక్షతన జిల్లాస్థాయి కార్యశాల జరిగింది.ఈ సమావేశం లో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్లు కో-కన్వీనర్లు మండల బిజెపి అధ్యక్షులు మండలాలకు చెందిన సభ్యత్వ ప్రముఖులు రాష్ట్రస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ఆన్లైన్,ఆఫ్లైన్ సభ్యత్వ నమోదులో ఇంచుమించు లక్ష సభ్యత్వాలు జిల్లాలో నమోదు కావడం,జిల్లాలోని భారతీయ జనతా పార్టీ శ్రేణుల సమిష్టి కృషి వల్లనే సాధ్యమైందని,అందులోనూ ఆన్లైన్ సభ్యత్వాలు,ఆఫ్లైన్ సభ్యత్వాలు అత్యంత పారదర్శకంగా జరగడం రాష్ట్ర పార్టీ ప్రశంసలు అందుకోవడం జిల్లాలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ గర్వపడాల్సిన అంశమన్నారు. జిల్లాలోని అభివృద్ధి వివిధ రకాల సమస్యల పరిష్కారం పార్టీ సంస్థాగత విస్తరణ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావడం జాతీయస్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్,జిల్లా సంస్థాగత ఎన్నికల సహాయ అధికారి పులి నరేంద్ర కుమార రెడ్డి,గోరంట్ల రమేష్,జిల్లా సాధారణ సభ్యత్వం ప్రముఖ గోపాల్ రెడ్డి,జిల్లా క్రియాశీలక సభ్యత ప్రముఖ ఆకుల కృష్ణమూర్తి,జిల్లా శ్రీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# వాటర్ రాఫ్టింగ్ క్యాంపులో మిట్స్ ఎన్‌సిసి విద్యార్థుల ప్రతిభ




కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు ఎన్.సి.సి క్యాడెట్ లాస్య ప్రియ కర్ణాటకలోని దండేలి నందు వాటర్ రాఫ్టింగ్ క్యాంపులో పాల్గొని ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ కార్యకమంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరు విద్యార్థినిలకు అవకాశం లభించగా అందులో మిట్స్ విద్యార్ధినికి అవకాశం లభించదని,స్విమ్మింగులో ప్రతిభ కనపరిచి ప్రశంస పత్రాన్ని లాస్య ప్రియా అందుకున్నట్లు ఆయన అన్నారు. మొత్తం 15 మంది ఈ క్యాంపులో ప్రతిభ కనపరచగా అందులో మన రాష్ట్రము ఆంధ్రప్రదేశ్ నుంచి లాస్య ప్రియా ఒకరే అని ఆయన అన్నారు. కల్నల్ మోహన్ నాయక్ చేతుల మీదుగా ఈ ప్రశంసపత్రాన్ని అందుకుందని ఆయన అన్నారు.వారం రోజులపాటు జరిగిన ఈ ట్రేనింగ్ క్యాంపు నందు క్యాడెట్లకు రాఫ్టింగ్ పై శిక్షణను, ప్రతి రోజు 5 కిలోమీటర్లు కాళీ నది నందు రాఫ్టింగ్ శిక్షణను లెఫ్టనెంట్ కల్నల్ జస్దీప్ సింగ్ ఆద్వర్యం క్యాడెట్లకు అందజేసినట్లు ఆయన అన్నారు.ప్రతిభ కనపరిచిన లాస్య ప్రియను కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, లెఫ్టనెంట్ కల్నల్ డాక్టర్ నవీన్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

# ములకలచెరువు ఎస్ఐ గాయత్రి బదిలీ



ములకలచెరువు,మేజర్ న్యూస్ : ములకలచెరువు ఎస్ఐ గాయత్రి బదిలీ అయినట్టు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా డీఐజీ ఆదేశాలతో ములకలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా పని చేస్తున్న గాయత్రీ ని బదిలీ చేసినట్టు తెలిపారు. పేటీఎంలో పనిచేస్తున్న ఎస్ఐ నరసింహులను మొలకలచెరువు ఎస్ఐ గాని నియమించారు. బదిలీ అయిన వారు వెంటనే వారి స్థానాలలో జాయిన్ కావాలని ఉత్తర్వులు జారీ చేశారు

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

## నేర సమీక్ష సమావేశంలో పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్య కలాపాలపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖ పట్ల ప్రజల్లో విశ్వస నీయత పెంచేలా విధులు నిర్వర్తించాలని, బహిరంగ మద్యపానం పై ముమ్మరంగా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలు సందర్శిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులలో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేసుల చేదన కొరకు జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. చోరీ కేసుల్లో సొత్తు ను త్వరితగతిన రికవరీ చేయాలని, రికవరీ చేసి బాధితులకు అప్ప జెప్పాలన్నారు. అనుమానాస్పద మృతి కేసులు, సైబర్ నేరాలు , పోక్సో కేసులు మరియు రేప్ కేసులు, మహిళలపై నేరాల కేసులలో విచారణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గంజాయి కేసులు, ఎస్సీ,ఎస్టీ కేసుల మీద ప్రతీ ఒక్క అధికారులను సబ్ డివిజన్ వారిగా అడిగి తెలుసు కున్నారు. దర్యాప్తు వేగాన్ని పెంచాలని, హత్య ఇతర కీలక మైన కేసు ల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన సేదించాలని ఆదేశించారు. గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు రవాణా మరియు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల బారిన పడ్డ బాధితులకు న్యాయం చేయాలన్నారు. మత్తు పదా ర్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువగా నమోదుచేయ్యాలని, రోడ్డు భద్రత పై వాహన దారులకు అవగాహన కల్పించాలని, వారికి హెల్మెట్ సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను తెలియజెప్పాలని సూచించారు. దాడులు ఉధృతం చేయాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారు లకు దిశా నిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెం ట్ లను త్వరితగతిన అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపుఎస్పి (అడ్మిన్) వెంకటాద్రి , రాయచోటి, మదనపల్లి, రాజ పేట సబ్‌డివిజన్ పోలీసు అధికారులు కృష్ణమోహన్, కొండయ్య నాయుడు, సుధాకర్, జిల్లాలోని సీఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# జీబీవీల అభివృద్ధికి రూ.2.52 కోట్ల నిధులు మంజూరు

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాయచోటి నియోజకవర్గంలోని కేజీబీవీల అభి వృద్ధికి రూ.2.52 కోట్ల నిధులు మంజూరు అయినట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మాటలు తప్ప సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. కేజీబీవీ పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొన్నాయి. కంప్యూటర్, లైబ్రరీ, ఆర్ట్ క్రాఫ్ట్ రూములు లేక విద్యార్థులు చదువుకోవడానికి సరైన పరిస్థితులు లేవన్నారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న పిదప నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలలో పర్యటించిన సమయంలో ఈ విషయాన్ని మంత్రి పరిశీలించారు. అదే సమయంలో కేజీబీవీ ఉపాధ్యాయులు విద్యార్థులు కూడా తమ సమస్యలను మంత్రికి విన్నవించారు. పరిస్థితులను చక్కదిద్దేందుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో రాయచోటి నియోజకవర్గంలోని 6 కేజీబీవీ పాఠశాలల్లో 11 పనులకు గాను రూ. 2.52 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈ నిధులతో రాయచోటి, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం, గాలివీడు, సంబేపల్లి మండ లాలలోని కేజీబీవీ లలో కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, ఆర్ట్ క్రాఫ్ట్ రూములు, మేజర్, మైనర్ మరమ్మత్తులు, ప్రహరీ గోడల పనులను చేపట్టడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

# కాచుకున్నది ఎవరు? దోచుకున్నది ఎవరు?

## తాళం తీయకుండానే సర్వం స్వాహ ...రైతు భరోసా కేంద్రంలో దోపిడీ






పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ వేసిన తాళం వేసినట్లే ఉంది, లోపల మాత్రం విద్యుత్ సామాగ్రి మొత్తం దోచేశారు. మరి వినడానికి వింతగా ఉన్న పుల్లంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంలో చోటుచేసుకున్న సంఘటన చూస్తే ఆశ్చర్యం కలగక మానదు. గత వైసిపి ప్రభుత్వంలో పుల్లంపేట మండలం కేంద్రంలో రైతు భరోసా కేంద్రాన్ని నిర్మించారు. అయితే అప్పటి ప్రభుత్వంలో నిర్మాణం జరుపుకోవడం, తరువాత ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడంతో చాలా రోజుల నుండి రైతు భరోసా కేంద్రం కాస్త పరేషన్ కేంద్రం అయింది. అయితే మంగళవారం రైతు భరోసా కేంద్రంలోకి వెళ్లిన వారికి అక్కడ సంఘటన చూసి మతి పోయినంత పని జరిగింది. బయట వేసిన తలం వేసినట్లే ఉన్న లోపల కార్యాలయానికి ఏర్పాటుచేసిన ఫ్యాన్లు, స్విచ్లు, లోపల ఉన్న వైరు సామాగ్రి మొత్తం గుర్తు తెలియని వ్యక్తులు దోచేశారు. విద్యుత్ పనులకు అలవాటు పడిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడినట్టు స్పష్టంగా కనబడుతుంది. అయితే బయట తాళం వేసిన కార్యాలయంలోకి ఎలా లోపలికి ప్రవేశించారు ఎప్పుడు ఈ దొంగతనం జరిగిందో మాత్రం తెలియడం లేదు. మొత్తానికి కార్యాలయాన్ని మాత్రం పూర్తిగా దోచేశారు. రైతు భరోసా కేంద్రం దొంగల బారిన పడి ఎటువంటి భరోసా లేకుండానే బోసిపోయి కనిపిస్తుంది.

# దివ్యాంగుల సేవే దైవ సేవ

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సేవే దైవ సేవగా అని భావిస్తూ పులివెందుల పట్టణంలోని శాసనమండలి సభ్యుడు వారి స్వగృహం నందు దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైకల్యం దేనికీ అడ్డురాదని, ఆత్మస్థైర్యంతో అవిటితనాన్ని జయిస్తూ ముందుకు కదులుతున్న దివ్యాంగులకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వీరికి ఎవరు సేవ చేసినా భగవంతుడికి సేవ చేసినట్టే. సమాజంలో అందరితో సమానంగా, సగౌరవంగా విభిన్న ప్రతిభావంతులు బతికేలా ప్రజాప్రతినిధులు, చారిటబుల్ ట్రస్టులు సేవాభావంతో పనిచేయాలని, వారికి ఏ అవసరం వచ్చినా ఎప్పుడూ అండగా ఉంటానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు సిద్ధన మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రం వీరారెడ్డి, పులివెందుల అధ్యక్షుడు మదూరు నారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నీటి సరఫరా చేయు సిబ్బందితో అత్యవసర సమావేశం

## మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపల్ పరిధిలోని నీరు సరఫరా చేసి సిబ్బందితో స్థానిక అన్నా క్యాంటీన్ వద్ద మంగళవారంకీలక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుసరించి నీటి సరఫరా చేయు సిబ్బంది తరచుగా క్లోరిన్ టెస్ట్ చేస్తూ అవసరమైన జాగ్రతలు తీసు కుంటూ ప్రజలకు మంచినీరు సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా. వర్షాకాలంలో మున్సిపాలిటీలోని ప్రజలకి అంటువ్యా ధులు లాంటి వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్ జ్వరాలు, కామెర్లు మొదలగు వ్యా దులు వ్యాపించకుండా వుండాలంటే కాచి వడగట్టిన నీరు త్రాగడం, వేడి వేడి ఆహారం తీసుకొవడం మంచిదని వార్డులోని ప్రజలకు ఈ విషయాలపై తెలియజేయాలన్నారు. కార్యాలయ పరిధి లోని సిబ్బంది కి క్లోరిన్ టెస్ట్ చేయు పరికరాలు అందచేస్తామన్నారు. ఇంటి చుట్టు పక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రముగా ఉంచుకావాలని తినుబండా రాల మీద ఈగలు వాలకుండా మూతలు ఉంచుకోనీ జాగ్రత్తలు పడా లన్నారు. నీటి సరఫరాలో అవసరమైనమేర లైన్‌కి నీరు వదిలి నీటిని వృదాచేయకుండ తరువాత లైన్ వారికి నీటి సరఫరా అయ్యేలా చూడా లని నీటి సరఫరా చేయి సిబ్బందికి సూచిం చారు. నీటిసరఫ రాలో సమస్య ఎక్కడైన ఏర్పడితే కనుగోని తక్షణమే పరిష్కారం చేయవలెను. ఇప్పటికే కొంత సిబ్బంది పనితీరు మెరుగుపడిందని ఇంకా కొంత మంది మారాలని, సరిగా పని చేయని సిబ్బందిని సమాచారం సేక రించి వారు విధులు నిర్వహిస్తున్న వార్డుల నుండి వేరే వార్డులకు మా రుస్తామని అప్పటికి మారకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలి యజేశారు. సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని నీరు వదిలే సమయాన్ని ముందుగా వార్డు లోని ప్రజలకు తెలియజే యాలని వార్డులలోనీరు వదిలేటప్పుడు ఒకే టైమింగ్ మెయింటైన్ చేయాలని తెలియజేశారు. నీరు సరఫరా చేయి సిబ్బంది నిత్యం తిరుగు తూ వాటర్ లీకేజీలు లేకుండా చూసుకొని ప్రజలకి మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వార్డులోని వినియోగ దారులు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడేలా ప్రజలలో అవగాహన కల్పించేలాకృషిచే యా లన్నారుఈ కార్యక్రమంలో కమీషనర్ వి.వి. నరసింహ రెడ్డితో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్ , మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.మహేష్,నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా
నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, వ్యవసాయం, వేంపల్లి, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం, బి. కోడూరు.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# తుఫాను బాధిత రైతులు ముందస్తు జాగ్రత్తలతో నష్ట నివారణ

## కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల



కలికిరిమేజర్ న్యూస్ : తుఫాను బాధిత రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే నష్టలను తగ్గించవచ్చునని కలికిరి కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల రైతులకు సూచించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు అక్కడక్కడ పండిన వరి పడిపోయి రైతులకు పంట నష్టం వాటిల్లిందని, ఇలాంటి పొలాలు మనుషులతో కోత కోయిస్తే బాగుంటుందని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. మంజుల మరియు ఇతర శాస్త్రవేత్తలు తెలిపారు. వివిధ మండలాలలో రబీ వేరుశనగ విత్తుకోవడానికి ఈ వర్షాలు అనుకూలమని తెలిపారు. టమోటా, మిరప, బొప్పాయి, ఉల్లి మొదలగు తోట పంటల్లో అక్కడక్కడ నీరు నిలవడం గమనించామని, ఈ నీటిని వీలైనంత త్వరగా పొలాల్లో నుంచి తీసివేయాలని సూచించారు. డ్రిప్పు ద్వారా జీవశిలీంద్రనాశినులైన ట్రైకోడెర్మా, సుడోమోనాస్ మందులను ఎకరానికి ఒక లీటరు చొప్పున ఈ పంటలకు అందించాలని తద్వారా వేరుకుళ్ళు తెగులు, ఆకు ఎండు తెగులు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చునని తెలిపారు. బాగా చివికిన పశువుల ఎరువును రబీ వేరుశనగలో అంతర కృషి సమయంలో ట్రైకోడెర్మా తో పాటు వేసుకుంటే మంచి ఫలితం ఉంటుందని తెలియజేశారు. టమోటోలో బ్యాక్టీరియా మచ్చ తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే నివారణగా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు మరియు 0.2 గ్రాములు స్టెప్టోమైసిన్ సల్ఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి నివారించవచ్చునని తెలియజేశారు.

# రైల్వే సమస్యలపై డిఆర్ఎంను కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి




ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ రైల్వే సమస్యలపై మంగళవారం రైల్వే డిఆర్ఎం ను డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కలిసి వినతి పత్రం అందించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాకపోవడంతో రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు త్వరితిగతిన పూర్తిచేయాలని, కోవిడ్ కు ముందు నిలుపుతున్న రైళ్లను మునుపటిలాగే నిలపాలని కోరుచు గుంతకల్ రైల్వే డిఆర్ఎం విజయ్ కుమార్ ను మంగళవారం గుంతకల్ డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గంలోని రైల్వే కోడూరు రామాయపాలెం వద్ద ఎల్ సి గేట్ నెంబర్ 87 అండర్ బ్రిడ్జ్ వద్ద నీళ్లు నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని త్వరతిగతిన నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, కుక్కల దొడ్డి గ్రామంలో రైల్వే ట్రాక్ వద్ద ఉన్న ఎస్టి భూములకు కరెంట్ తీసుకునేందు అనుమతి ఇవ్వాలని విన్నవించామన్నారు. తల్లెం భరత్ కుమార్ రెడ్డి వెంట కుక్కలదొడ్డి సర్పంచ్ బండి వడ్ల పూర్ణమ్మ, బండి రమణయ్య మహేష్,తదితరులు ఉన్నారు.

# ఉల్లాస్ యోజన ద్వారా నిరక్షరాస్యత తగ్గించాలి: ఈవోపీఆర్డి



వీరబల్లి, మేజర్ న్యూస్ మండలంలోని నిరక్ష రాక్షసులను లేకుండా చేయడమే ఉల్లాస్ యువజన ముఖ్య ఉద్దేశమని పిఓపిఆర్డి రామచంద్రారెడ్డి అన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలకు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలం లోని 500 మంది స్వయం సహాయక సంఘ సభ్యులను గుర్తించి వారికి వలంటరీ టీచర్లతో అక్షర జ్ఞానం నేర్పించడం జరుగుతుందన్నారు.అంగన్వాడీ టీచర్ పరిధిలో 10 మంది అభ్యాసకులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలో నిరక్షరాశులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియం ఖాదర్ వలి,వయోజన విద్యా సూపర్‌వైజర్ మాధావిలత,అంగన్వాడీ సూపర్ వైజర్లు సరస్వతమ్మ, లలితమ్మ, వాలంటరీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వరిపంట మొలకెత్తకుండా కల్లుప్పు చల్లుకోవాలి

## - రైతులకు ఏవో నాగప్రసాద్



మదనపల్లె,మేజర్ న్యూస్ : పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చిన్నతిప్పసముద్రం పంచాయతీ రేగడ గొల్లపల్లి,రేగంటివారి పల్లి మిట్టపల్లి గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పర్యటించడం జరిగింది.ఇందులో భాగంగా వర్షానికి నేలకొరిగిన వరి పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా ఏవో నాగప్రసాద్ మాట్లాడుతూ వర్షాలకు నేలకొరిగిన పొలాల్లో కల్లుప్పు ఎకరాకు 15-20 కేజీల చొప్పున చల్లుకున్నట్లయితే విత్తనం మొలకెత్తదుని తెలియజేశారు. అలాగే ప్రదర్శనను చేసి చూపించడం జరిగింది.కాబట్టి వర్షానికి దెబ్బ తిన్న వరి పొలాల్లో రైతులందరూ కల్లుప్పును చల్లుకోవాల్సిందిగా సూచిం చారు. వ్యవసాయ శాఖ,ఉద్యాన శాఖ సిబ్బంది సుబ్రహ్మణ్యం, నాగేశ్వరి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన మన్నూరు వైసీపీ నాయకుడు




రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ రాజంపేట పట్టణం మన్నూరు చెందిన వైసీపీ నాయకులు అయోధ్య మంగళవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎల్లటూరు ఆధ్వర్యంలో మన్నూరు చెందిన పలు వైసీపీ నాయకులు కూడా వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి వారి యొక్క పరిపాలన పై మంచి అభిప్రాయంతో వారితో కలిసి ప్రజలకు సేవ చేయాలన్న దృక్పథంతో జనసేనలో చేరడం జరిగిందని జనసేన పార్టీలో తమ సాయి శక్తుల కృషిచేసి ప్రజలకు సేవ చేస్తామని వారు తెలియజేశారు. ఈ సందర్భం గా జనసేన తీర్థం పుచ్చుకున్న నాయకులకు జనసేన పార్టీ సమన్వయకర్త ఎల్లటూరు శ్రీనివాసరాజు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లటూరు శివరామరాజు, ఊటుకూరు నాయకుడు పెడకాల సుధాకర్, కుమార్ , గుణికల చిన్న జనసైనికులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలు సజావుగా జరగాలి




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో ఈనెల ఎనిమిదో తారీకు జరిగే సాగునీటి సంఘాల ఎన్నికలు ఎన్నికల అధికారులు సజావుగా జరగడానికి సహకరించాలని ప్రధాన ఎన్నికల అధికారి ఇరిగేషన్ ఈ ఈ సురేష్ బాబు, ఏ ఈ సతీష్ కుమార్ గౌడ్ లు సూచించారు. మంగళ వారం మండలంలోని 11 సాగునీటి సంఘాలపై ఈనెల 5వ తేదీ నామినేషన్లు పర్వం అనంతరం 8వ తేదీ ఎన్నికలు జరుగుతాయన్నారు. సాగునీటి ఎన్నికల ప్రక్రియలో భాగంగా గుండ్లపల్లి చెరువు ఎన్నికల అధికారిగా డిటి రవీంద్ర సహాయ అధికారిగా శ్రీనివాసులు, కన్నెమడుగు చెరువు కు మదనమోహన్, బాలకృష్ణ నాయక్, రా చెరువుకు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఈ డి టి మౌలాలి, పంచాలమర్రి చెరువుకు ఎఈ హరినాథ్, ఎమ్మార్ఐ ముద్దుకృష్ణ, బాలిరెడ్డి చెరువుకు ఏ ఈ వినోద్ కుమార్, సర్వేయర్ నరేంద్ర, బయమ్మచెరువుకు సురేష్ కుమార్ రెడ్డి, సురేష్ రెడ్డి కోటకొండ చెరువుకు దిలీప్ కుమార్ నాయక్, సిడిపిఓ నాగవేణి, అక్కమ్మ చెరువుకు ఏవో రమణ కుమార్, సూపర్వైజర్ ధనలక్ష్మి, గోపి దిన్నే చెరువుకు ఏవో థామస్ రాజా, చంద్రశేఖర్, అన్నగారిపల్లి ఒడ్డుకు ఎంఈఓ 2 నాగ సుబ్బరాయుడు, సూపర్వైజర్ రాధమ్మ, పెద్దేరు ప్రాజెక్టుకు ఎంఈఓ త్యాగరాజు, సూపర్వైజర్ కవిత రాణిలకు ఎన్నికల నిర్వహణ, విధివిధానాలపై కూలంకషంగా సూచనలిచ్చారు.

# వందశాతం అక్షరాస్యతే అందరి లక్ష్యం

## ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో 100% అక్షరాస్యత సాధించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలు, మహిళా సంఘాలు, సచివాలయ సిబ్బంది కి అక్షరాస్యత సాధన పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సంబంధిత శాఖల ప్రతినిధులు తమ పరిధిలోని నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, ఏటీఎం గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, సూపర్వై జర్లు రాధ, అంగన్వాడీలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు భవిత కేంద్రం సంక్షేమ నిలయం : ఎంఈఓ



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రంలోని భవిత కేంద్రం దివ్యాంగులకు సంక్షేమ నిలయంగా నిలిచినట్లు ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. మంగళ వారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భం గా ఆయన భవిత కేంద్రంలో కేక్ కట్ చేసి పిల్లలకు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వ హించి బహుమతులు అందజేశారు. దివ్యాంగుల తల్లిదండ్రులు తమ పిల్లల లోపాల పై బాధపడకుండా భవిత కేంద్రంలో చేర్చి శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగుల తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 నాగ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు రేఖ,శ్రావణి, ఫిజియోథెరపీ సరళ, తంబళ్లపల్లె హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, హరిజనవాడ హెచ్ఎం సాంబశివ, ఫోర్డు నరసిం హులు, సీఆర్పీలు సుధాకర్, బాలకృష్ణ దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణంలో మంగళ వారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జాతీయ రహదారిపై మణికంఠ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు నిర్వహించారు. వినాయకుడు అయ్యప్ప స్వామి సుబ్రహ్మణ్య స్వామిలకు పంచామృతాభిషేకలను నిర్వహించారు. అష్టోత్తర పూజలు చేశారు. ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అభిషేక పూజలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ పాల ప్రకాష్, కృష్ణయ్య నాయుడు, ఆలయ గురుస్వామి కొండా సత్యనారాయణ, గురుస్వాములు నాగరాజు, చంద్రమౌళి, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ బాబు ,వెంకటరెడ్డి, దాము ఆచారి, సుధాకర్ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని దుశ్శాలవతో సన్మానించారు. అనంతరం సాయంత్రం బ్రహ్మోత్సవం ప్రారంభమైంది. కన్న స్వాములు కలశాలతో స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్నారు. నెల్లూరు చెందిన బాలికలు కోలాటం నృత్యం ప్రజలను ఆకట్టుకుంది. పాత బస్టాండ్లో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. ఆర్ఎస్ రోడ్ , జిఎంసి క్లబ్, రెడ్డి వారి వీధి బండ్ల వీధి ప్రధాన రహదారి మీదుగా గ్రామోత్సవం సాగింది. ఈడిగపాలెం సర్కిల్లో అయ్యప్ప స్వాములకు, భక్తులకు బిక్ష ఏర్పాటు చేశారు. గ్రామోత్సవం, స్వాములకు భిక్షకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు సహకారం ఇచ్చారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## - రాజంపేట తాహసిల్దార్ పీర్ మున్ని

రాజంపేట రూరల్ ,మేజర్‌న్యూస్ ఈనెల 6వ తేదీ శుక్రవారం నుండి ప్రారంభమయ్యే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట మండల తాహసిల్దార్ పీర్ మున్నీ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సులు డిసెంబర్ 6 తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలు ఈ సదస్సులో పాల్గొని వారి రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు.

# జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" అధ్యాపకులు "జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవం" సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లె, పులివెందుల మండలం లో 'వ్యవసాయం వ్యవసాయ విద్యా ప్రాముఖ్యత' గురించి పాఠశాల విద్యార్థులకు 03 డిసెంబరు అనగా మంగళవారం సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) ఏటా డిసెంబర్ 3వ తేదీని స్వతంత్ర భారత ప్రథమ రాష్ట్రపతి మరియు కేంద్ర వ్యవసాయ మంత్రి, భారతరత్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని వ్యవసాయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయం, వ్యవసాయ విద్య ప్రాముఖ్యత గురించి పాఠశాల విద్యార్థులకు సవివరంగా వివరించారు. అధ్యాపకుడు డాక్టర్ జాకిర్ బాషా 'ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం' అందిస్తున్న పలు డిగ్రీ కోర్సులు గురించి విద్యార్థులకు వివరంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ జయమ్మ, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, ఎన్.వి. సుబ్బారెడ్డి, పీ.డి డాక్టర్ రాజశేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఫసల్ భీమా ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్



కలనపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని రాజుపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం గురించి అవగాహన మరియు వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు తెలియ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జాఫర్ షరీఫ్, తెలిపారు. మంగళవారం కలసపాడు మండలం లోని రాజుపాలెం గ్రామంలో పొలం పిలు స్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అగ్రికల్చర్ అధికారి జాఫర్ షరీఫ్ మాట్లా డుతూ ప్రతి ఒక్క రైతు కు తెలియ చేయడం ఏమనగా పంటల సాగు చేసుకునే రైతులు వ్యవసా యదారులకు వ్యవసాయశాఖ అధికారులు ప్రదాన మంత్రీ ఫసల్ భీమా యోజనా పదకము గురించి రైతులకు అవగాహన కలిగించడం జరిగింది. మాట్లాడుతూ ప్రతి రైతు ప్రధాన మంత్రి ఫజల్ భీమా యోజనా పథకం ద్వారా వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులు గురించి రైతు లకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజుపాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు, బీ.శివా, ఏపీసిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివ, ఏపీసిన్ఫ్ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా నరేన్ జన్మదిన వేడుకలు

చింతకొమ్మదిన్నె, మేజర్ న్యూస్ : కమలాపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,మంగళవారం నాడు స్థానిక కడప రాయచోటి రింగ్ రోడ్డు వైయస్సార్ సర్కిల్ నందు చింతకొమ్మదిన్నె వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం యువనేత నరేన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బాణాసంచా పేల్చి,కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు,ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నాయకులు కళా యాదవ్ పట్టాభి రెడ్డి,పుల్లూరు శ్రీనివాసులు,శ్రీరాముల్ రెడ్డి, రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో భాగంగా తోపుడు బండ్లను తొలగించిన అధికారులు





యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మున్సిపల్ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగంగా చిరు వ్యాపారస్తుల తోపు డుబండ్లను తొలగింపు పనులను మున్సిపల్ అధికారులు చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ జీవనోపాధి పొందుతున్నాము ఎలాంటి ముంద స్తు సమాచారం లేకుండా మా బండ్లను తొలగించడం ఎంతవరకు సమంజసమని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ కమిష నర్ శేషఫణి ఆదేశాల మేరకు టౌన్ ప్లానర్స్ అధికారులు వచ్చి నాలుగు రోడ్ల కూడలిలోని చిరు వ్యాపారస్తుల తోపుడు బండ్లను తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్భంలో సంఘ టన స్థలానికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ శేషఫణితో చిరు వ్యాపారస్తులు వాదనకు దిగారు. తమకు ఉపాధి కల్పిం చడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారని తెలియజేశారు. ఉదయా =న్నే దౌర్జనంగా మా బండ్లను ఖాళీ చేపించడం దారుణం అన్నారు. మాకు ఉ పాధి కోసం మున్సిపల్ అధికారులు స్థలాన్ని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం పై మున్సిపల్ కమిషనర్ శేష ఫణి మాట్లాడుతూ ముందు ఇక్కడి నుంచి ఖాళీ చేస్తే తర్వాత ఉపాధి కల్పించి స్థలం ఏర్పాటు చేస్తామ న్నారు. ఇటీవల నాలుగు రోడ్ల కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని కూడలి లోని సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డు విస్తరణ పనులు చేస్తామని ఆయన అన్నారు. ఎటువంటి ఘర్షణ జరగకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు.

# ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం



వేముల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పులివెందులలో ప్రతిష్టాత్మకమైన లయోలా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌కు వేముల మండలం యుసిఐఎల్‌లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 70వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ప్లాటినం జూబ్లీ వేడుకల ఆధ్వర్యంలో యు సి ఐ ఎల్ తుమ్మలపల్లె యూనిట్‌లో ఏర్పాటు చేసిన పులివెందుల లయోలా పాలిటెక్నిక్ సందర్శన. డిఏఈ 1954లో అటామిక్ ఎనర్జీ ఫర్‌ది నేషన్ కోసం స్థాపించబడింది. ఇప్పటి వరకు, 400 మంది విద్యార్థులు అత్యంత అధునాతన మైనింగ్ మరియు ఖనిజ ధాతువు ప్రాసెసింగ్ పద్ధతులను చూశారు. 70 సంవత్సరాల స్థాపనలో డిఏఈ మరియు యూసిఐఎల్ యొక్క అనేక కార్యక్రమాల గురించి సమాచారాన్ని అందించడం ద్వారా ప్రోగ్రాం యొక్క యాంకరింగ్ శ్రీ విపిన్ కుమార్ శర్మ, అడిషనల్ సూపరింటెండెంట్ మిల్ మరియు .రాజేష్, అడిషనల్ సూపరింటెండెంట్ .(మెకానికల్) చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుమన్ సర్కార్, డిజిఎం మిల్ హెచ్ ఓ డి మరియు కిషోర్ భగత్, డిజి ఎం మైన్ హెచ్‌ఓడి వారు న్యూక్లియర్ ఎనర్జీ బెనిఫిట్స్, సేఫ్ ఎనర్జీ ప్రొడక్షన్ వైపు విద్యార్థులను ప్రేరేపించారు మరియు యుసిఐఎల్ యొక్క అన్ని యూనిట్లకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. డిఏఈ మెమెంటో లయోలా ప్రిన్సిపాల్ కి మైన్స్ ఏజెంట్ కిషోర్ భగత్ సార్ మెమెంటో సమాచార బ్రోచర్లు పంపిణీ చేయబడ్డాయి. గనుల మేనేజర్ బడాబత్ శ్రీను, అమ్జద్ అలీ, మోహన్ రెడ్డి, వాసు దేవారెడ్డిలు మైనింగ్ మరియు ఒర్ ప్రాసెసింగ్ లో జియాలజీ విభాగంలోని అనేక అంశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. యురేనియం ధాతువు తవ్వకం మరియు మిల్లులో అనేక పరికరాలు మరియు యంత్రాల సహాయంతో తదుపరి ప్రాసెసింగ్ గురించి ప్రాథమిక వివరాలను తెలుసుకున్నందుకు విద్యార్థులు చాలా సంతోషించారు. ప్రొఫెసర్ హెచ్ ఓ డి ,బి. ప్రసాద్ ఇటువంటి శిక్షణా కార్యక్రమం వర్క్‌షాప్ ఏర్పాట్లలో సహాయం చేసినందుకు మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్జద్ అలీ, సోంజోయ్ ఛటర్జీ, వాసుదేవ్ రెడ్డి, గౌతమ్ కొల్లూరు, కె.నాగరాజు, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భవిత స్కూలులో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

## విభిన్నప్రతిభావంతుల స్ఫూర్తి – విశ్వప్రగతికి కీర్తి – పులివెందుల రూరల్ సీఐ వెంకట రమణ



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, సమగ్ర శిక్ష, సమ్మిళిత విద్యా విభాగం ఆధ్వర్యంలో, పట్టణంలోని చిన్నన్న రూముల రోడ్డు లో ఉన్న భవిత స్కూల్ లో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ, ప్రముఖులతో కలిసి దివ్యాంగుల స్ఫూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం సంఘమిత్ర సేవాసంస్థ అధ్యక్షులు సిరాజుద్దీన్ సమకూర్చిన దుప్పట్లు దివ్యాంగులయిన చిన్నారులకు పంపిణీ చేశారు. వివిధ రకాల ఆటలు పోటీలలో విజేతలైన భవిత విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన సంఘమిత్ర సేవా సంస్థ అధ్యక్షులు సిరాజుద్దీన్ మాట్లాడుతూ, తాను గత నాలుగు దశాబ్దాలుగా దివ్యాంగుల సహాయ సేవా కార్యక్రమాలకు నిరంతరం చేపడుతున్నానని, భవిష్యత్తులో వారికి మరింత చేయూతనిచ్చేందుకు తాను ప్రయత్నిస్తానని తెలిపారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర రావు, ఎంఈఓ – 2 రామానాయుడు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులందరికీ భవిత స్కూలు ద్వారా ప్రత్యేక సహిత విద్యను అందిస్తున్నామని, వారికి ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్, స్టైపెండ్, స్కాలర్ షిప్ లాంటి ప్రభుత్వ ప్రోత్సాహకాలు వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. భవిత స్కూల్ విద్యార్థులకు అమూల్యమైన సేవలందిస్తున్న ఐఈఆర్‌టిలు, ప్రకాశమ్మ, స్వాతి, కేర్ టేకర్ అరుణ తదితరులను అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గడ్డం కైలాసం ఆలపించిన దివ్యాంగుల చైతన్య గీతాలు అందరినీ అలరించాయి. అనంతరం సంఘమిత్ర సిరాజుద్దీన్, గడ్డం కైలాసంలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పులివెందుల మండల విద్యాశాఖలో రిసోర్స్ పర్సన్ గా పనిచేసి, ముద్దనూరు మండలంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న తల్లం సురేంద్రనాథ్ సహకారంతో వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి సంఘమిత్ర సిరాజుద్దీన్, మండల విద్యాశాఖాధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడు, ఉపాధ్యాయులు కైలాసం, తల్లం సురేంద్రనాథ్, శ్రీనివాసరెడ్డి ,రెండో వార్డు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నమ్మ, భవిత స్కూల్ రిసోర్స్ ఉపాధ్యాయులు ప్రకాశమ్మ స్వాతి, సీఆర్పీలు ఉమామహేశ్వరి, ఓబులేసు, సావిత్రి, కవిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోన మల్లేశ్వర స్వామి ఆలయంలో భాగవత సప్తాహం ముగింపు వేడుకలు



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని శ్రీ కోణ మల్లేశ్వర స్వామి సన్నిదిలో మంగళవారం భాగవత పఠనం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో హైందవ శంఖారావం కరపత్రాలు హిందూ నగారా మాసపత్రిక హుండవ శంఖారావం స్టిక్కర్ని విడుదల చే సారు సరస్వతి విద్యాలయాల జిల్లా అధ్యక్షులు . ఆర్,ఎస్, ఎస్,జిల్లా సంఘ చాలక్ శ్రీ దేవీ రెడ్డి,రామ చంద్రారెడ్డి, విడుదల చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5 న విజయ వాడలో జరిగే హైందవ శంఖారావం బహిరంగ సభకు లక్ష లాదిగా హిందూ వులు తరలి వచ్చి ఆ కార్యక్రమంజయ ప్రదం చే యాలని ఆయన కోరారు. కార్య క్రమంలో భాగవతం సమాజం, అధ్యక్షులు కేశనపల్లి నరేంద్ర, సుధాకర్, నాయుడు, పార్నపల్లి కోణ నిత్యాన్నదాన అధ్యక్షులు నాగభూషణం, మీడియా ఇన్చార్జి యాగంటి బాలకృష్ణరెడ్డి, నాగలింగారెడ్డి,విశ్రాంత, ఏపిజిబి, మేనేజర్ జొన్నల గడ్డ గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ కమిషనర్ జి. రాముడు ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం దోమల నివారణ చర్యలలో భాగంగా వెంకటా పురం వార్డు సచివాలయ పరిది నందు ఇన్చార్జ్ శానిటేషన్ సెక్రటరీ నటరాజ్ ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ ఏరియాలలో ప్రతి వార్డులో దోమల నివారణకు పాగింగ్ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచు కోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపాలిటీ వాహనాలకు అందించాలని, ఎక్కడైనా మున్సిపాలిటీ పరిధిలో సమస్య తలెత్తితే మున్సిపల్ సిబ్బందికి తెలియజేస్తే తక్షణమే చర్యలు చేపట్టే విధంగా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలో ఎస్ కే ఆర్, ఎస్కేఆర్ బోటనీ విద్యార్థినిలు

డాక్టర్ సుబ్రహ్మణ్యం




కడప, మేజర్‌న్యూస్: ఎస్కేఆర్, ఎస్ కే ఆర్ బోటనీ విద్యార్థినిలు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కడప లో నిర్వహించిన హెర్బేరియం టెక్నిక్స్, మెథడాలజీ అంశం పైన రెండు రోజుల నేషనల్ వర్క్ షాప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చివరగా ఫీల్డ్ ట్రిప్పును ఒక అంశంగా నిర్ణయించారు. ఈ క్షేత్ర పర్యటనలో పట్టణములోని ప్రముఖ మహిళా కళాశాల అయిన ఎస్కేఆర్, ఎస్ కే ఆర్ (కోటిరెడ్డి) మహిళా కళాశాల నుండి డాక్టర్ పి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో దాదాపు 46 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. వీరు పురుషుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బొటానికల్ గార్డెన్లో ఉన్న వివిధ రకాల ఔషధ మొక్కలు అలంకరణ మొక్కలు అంతరించిపోతున్న మొక్కలు పండ్ల మొక్కలు నీటి మొక్కలు ఆకుకూరలు మొక్కలు మొదలగు వాటిని గ్రహించి అధ్యయనం చేశారు ఈ కార్యక్రమంలో యోగివేమన యూనివర్సిటీకి చెందిన బోటనీ ప్రొఫెసర్ మధుసూదన రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన డాక్టర్ సురేష్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మరియు రామకృష్ణ అదే విధంగా మహిళా కళాశాల కు చెందిన డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాగరత్నమ్మ, అనురాధ పాల్గొన్నారు. కార్యక్రమం చివరన అందరూ వారు గుర్తించిన మొక్కలకు సంబంధించిన సమాచారాన్ని అంతటిని ఫీల్డ్ రిపోర్టు రూపంలో డిపార్ట్మెంట్ ఆఫ్ బొటనికి అందజేశారు.

# అంబక పల్లె నుంచి ప్రారంభమ్కైన శబరిమలై 8వ మహా పాదయాత్ర

- వైసిపి నాయకులు బండి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో మహా పాదయాత్ర
- అయ్యప్ప శరణు ఘోషతో సాగుతున్న పాదయాత్ర - అడుగడుగునా సాదర స్వాగతం
- వరుసగా 8 వ యేడాది మహా పాదయాత్ర - మరో 23 రోజుల పాటు సాగనున్న పాదయాత్ర...



లింగాల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం అంబకపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బండి శ్రీనివాసులరెడ్డి శబరిమలై 8వ మహా పాదయాత్ర ప్రారంభమైంది. మంగళవారం లింగాల మండలం అంబకపల్లె నుంచి ప్రారంభమైన ఈ మహా పాదయాత్ర పులివెందులకు చేరుకుంది. అంబకపల్లె ఆవుల స్వామి దేవాలయం లో అయ్యప్ప స్వామికి పూజలు చేసి ఇరుముడి కట్టుకొని పాదయాత్రగా బయలుదేరారు. అంబకపల్లె నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర సందర్భంగా గ్రామ గ్రామనా ప్రజలు పాదయాత్ర బృంధానికి హరతులిచ్చి స్వాగతం పలికారు. ప్రతి పల్లెలోను వేడుకగా మెరవని నిర్వహించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. అయ్యప్ప భక్తి గీతాలాపనతో పాదయాత్రలో పాల్గొన్న స్వాములు ప్రజల, భక్తుల ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించారు. పాదయాత్ర పులివెందులకు చేరుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు, పట్టణ ప్రజలు పాదయాత్ర బృంధానికి ఘన స్వాగతం పలికారు. వరుసగా 8వ సారి మహ పాదయాత్ర చేపడుతున్న స్వాములకు అయ్యప్ప అశీస్సులు మెండుగా ఉండాలని, మహ పాదయాత్ర సజావుగా సాగాలని, పాదయాత్ర పూర్తయ్యే వరకు స్వాములకు మంచి అరోగ్యాన్ని ఇవ్వాలని భక్తులు అకాంక్షించారు. ఈ మహా పాదయాత్ర వైఎస్అర్, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల మీదుగా 24 రోజుల పాటు కొనసాగనుండగా, మొత్తం 800 కి.మీల మేరా సాగనుంది. పాదయాత్రలో భాగంగా ఇరుముడిని తలపై పెట్టుకొని అయ్యప్ప శరణు ఘోషతో ఈ పాదయాత్ర కొనసాగించనున్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహోత్సవం





కమలాపురం, మేజర్‌న్యూస్ : స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో అయ్యప్ప స్వామి మాలధారణతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ ఆలయంలో స్వామియే శరణమయ్యప్ప అనే నాదంతో పులకించింది ఉదయం నుంచి వేదపండితులు పలు రకాల పూజలు అభిషేకాలు హెూమాలు నిర్వహించారు ఈ భక్త సందోహాన్ని చూస్తే ఈ ఆలయం శబరిమలై సన్నిధానాన్ని తలపించింది. అయ్యప్ప దీక్షదారులు కలశాన్ని అయ్యప్ప నామ స్మరణల మధ్య ఊరేగించారు. కలశంలోని పూజా ద్రవ్యాలతో స్వామివారిని అభిషేకించారు. అలాగే అమృతేశ్వరస్వామి, ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తి పీఠాలకు ప్రత్యేక పూజల తో పాటు అలంకరణ చేశారు. ఈ గ్రామస్తులు సందర్భంగా గురుస్వామి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అయ్యప్పదీక్ష దారులు, వాలంటీర్లు సేవలందించారు. పుర ప్రముఖులతోపాటు అధికారులు, ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు. కుంకుమాభిషేకం, అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు చేసిన శరణు ఘోషతో ఆలయం శబరిమలై సన్నిధానాన్ని తలపించింది. అయ్యప్ప దీక్ష దారులు కలశాన్ని అయ్యప్ప నామ స్మరణల మధ్య ఊరేగించారు. సాయంత్రం కమలాపురం పట్టణంలోని పురవీధులలో అయ్యప్ప స్వామి గ్రామత్సవాన్ని మేళ తాళాలతో బాణ సంచా పేలుచుతూ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పొలాలను పరిశీలించిన జిల్లాప్రాజెక్ట్ మేనేజర్





లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ఆక్కుల గారి పల్లి గ్రామపంచాయతీలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ ప్రకృతి వ్యవసాయంలో వినూత్న పద్ధతిలో వేసిన మోడల్స్‌ని సందర్శించడం జరిగింది. ఛీనీ పంటలను భూమిని ఖాళీగా ఉంచుకున్న 365 రోజులు పంటలతో కప్పి ఉంచాలని పద్ధతిలో నవధాన్యాలతో వేసి పచ్చగా ఉంచడం వలన వాటి వేర్ల నుండి భూమిలోనికి కావాల్సిన లిక్విడ్ వదులు తాయి భూమిలో సూక్ష్మజీవులకు ఆహారంగా ఉపయోగపడతాయి. సూక్ష్మ స్థూల పోషకాలు అన్నీ కూడా ప్రధాన పంటలకు అదుతాయని ఆయన అన్నారు. అదేవిధంగా బయోడైవర్సిటీకోసం పలు పంటలు విధానంలో పంటలు వేసుకోవాలని అన్నారు, అదేవిధంగా ఆ గ్రామంలోని రైతులందరికీ కూడా అందుబాటులో ఉండేలా కషాయాల షాపును.ఉండడం చూసి వాటిలో అన్ని రకాల పురుగులు తెగులకు నివారణ కొరకు బ్రహ్మాస్త్రం, దశపర్ని, కోడిగుడ్డు నిమ ద్రావణం, చేప బెల్ల ద్రావణం కషాయాలు, ద్రావణాలు, చూడడం జరిగిందని అన్నారు.ఎటిఎం మోడల్,ఏ,గ్రేడ్ మోడల్ విజిట్ చేసి రైతులకు వాటి వలన రైతుకు వచ్చే లాభాలను ఆయన రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్, నరసింహారెడ్డి ఎన్ ఎఫ్ ఏ,భాస్కర్ రెడ్డి ఎం, టి, జయ నాయక్ పి ఆర్ పి,యామిని లత ఎం ఎం టి,యశోద ఉదయ్ కృష్ణారెడ్డి రైతుల పాల్గొన్నారు.

# చెన్నూరులో ఘనంగా నరేన్ రామాంజుల రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## సేవా కార్యక్రమాలు చేసిన వైసీపీ నేతలు





చెన్నూరు, మేజర్‌న్యూస్: కమలాపురం వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి, సి.కే దిన్నె జెడ్పిటిసి, యువనాయకుడు నరేన్ రామాంజులరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వైసీపీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముందుగా చెన్నూరులోని వైఎస్‌ఆర్సీపీ కార్యాలయం వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం చెన్నూరు పాత బస్టాండ్ వద్ద వైయఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.అదే విధంగా పుష్పగిరి రోడ్డులోని పునీత్ లారెన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న,పెద్ద,ధనిక,పేద అనే తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయతగా పిలుస్తూ ప్రజలకు ఇబ్బందులు ఉన్నాయని తెలిస్తే నేనున్నాను అంటూ ధైర్యం చెబుతూ ప్రజల మన్ననలు పొందిన యువనాయకులు పోచంరెడ్డి నరేన్ రామాంజులరెడ్డి అన్నారు.తమ యువనాయకుడి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.తమ అభిమాన యువనేతను ఆ దేవుడు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని అలాగే ఆయన మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఘనంగా జరువుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జి.ఎన్.భాస్కర్ రెడ్డి,పెడబల్లి గణేష్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,ఎర్రసాని మోహన్ రెడ్డి,యువ నాయకులు గుమ్మళ్ల సాయికుమార్ రెడ్డి,నిత్య పూజయ్య,నిరంజన్ రెడ్డి, సత్య రాజు, గుమ్మళ్ల శివారెడ్డి,మధుసూదన్ రెడ్డి, రామాంజనేయులు, పుల్లారెడ్డి,ఉమా మహేశ్వర్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి,మైనారిటీ నాయకులు అన్వర్ బాషా, అబ్దుల్ రబ్,వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాగలేరు రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

వేముల, మేజర్‌న్యూస్: మంగళవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక చాగలేరు గ్రామం లోని రైతు సేవ కేంద్రం లో వేముల మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి ఆద్వర్యం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ను చేపట్టారు.ఈ కార్యక్రమం లో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ సి వ్యవసాయ అధికారులు పద్మజ, నాగ భూషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా డి ఆర్ సి ఎ.ఓ పద్మజ మాట్లాడుతూ శనగ లో తడి వేరుకుళ్ళు తెగులు గురించి వాటి సంరక్షణ పై రైతులతో మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలు మొదలు కుళ్ళు తెగులు లక్షణాలని పోలి వుంటాయి అని అన్నారు. పొలంలో మొక్కలు అక్కడక్కడ ఎండిపోవును అని, ఈ తెగులు మొలక దశ నుండి విత్తిన ఆరు వారాల వరకు ఎక్కువ తేమ కలిగిన నేలల్లో గమనించవచ్చు అని, సాగు నీటి ద్వారా పండించే శనగలో ఈ తెగులు పెరుగుదల అధికంగా ఉంటుంది అని అన్నారు. వ్యాధి సోకిన మొక్కలు పసుపు రంగులోకి మారి ఆకులు మరియు కాడలు వ్రేలాడడం జరుగుతుంది అని , ముదురు గోధుమ రంగు మచ్చల క్రింది భాగములోని కాండం మరియు వేర్లు కుళ్ళడం మరియు అక్కడ గులాబీరంగు బూజు ఎదుగుదలను రైతులు గమనించ వచ్చు అని తెలిపారు. ఈ వ్యాధి కారకం చల్లని ఉష్ణోగ్రతలు (11-18లీ డిగ్రీల సెంటిగ్రేడ్) మరియు నేలలో తేమ అధికముగా వున్నప్పుడు త్వరగా వ్యాప్తి చెందుతుంది అని, పంట మీద తెగులు లక్షణాలు గమనించిన వెంటనే హెక్సాకోనజోల్ 2 మిలీ లేదా కార్బెండజిం ం మాంకోజెబ్ ఏ 2గ్రా మరియు 19:19:19 ఏ 10 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్క మొదళు తడిచేటట్లు పిచికారీ చేసుకోవాలి అని తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ రబి సీజన్ లో పంటల భీమా కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు ను ప్రకటించింది అని తెలిపారు. ఈ సీజన్ లో రైతులే ప్రీమియం అమౌంట్ ను మీ సేవ కేంద్రం లో కాని, గ్రామ సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ దగ్గర కానీ కట్టాలన్నారు .డిసెంబర్ 15 తేదీ లోపల కట్టాలన్నారు. రైతులు ఆర్ ఏస్ కే అసిస్టెంట్ ను సంప్రదించి పంట ధ్రువీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు పాసుబుక్ ని తీసుకొని మీసేవ కేంద్రం లో సమర్పించి ప్రీమియం అమౌంట్ ను పే చేయాలన్నారు. సెనగకు ఎకరానికి 480, వేరుశెనగకు ఎకరానికి480, పొద్దు తిరుగుడుకు ఎకరానికి 300,మినుములకు ఎకరానికి285, పెసర కు ఎకరానికి 270 రూపాయలు కట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో చాగలేరు వ్యవసాయ అసిస్టెంట్ లలిత, రైతులు పాల్గొన్నారు.

# కడపలో కమిషనర్ మార్నింగ్ విజిట్

కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ : కడప నగరంలో మంగళవారం కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్శనలో ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ విభాగం సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఓం శాంతి నగర్ రోడ్ నంబర్ 19 మరియు 7: రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. క్లాప్ వాహనాలలో ఇంటింటి చెత్త స్వీకరణ సక్రమంగా కొనసాగుతూ 100% అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. రాజీవ్ మార్గ రోడ్ పెవర్స్ మరమ్మత్తు పనులను పరిశీలిస్తూ, నాణ్యత లోపాలు లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గాంధీ ప్లాజా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని హార్టికల్చర్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజల కోసం పార్కును అందుబాటులో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాజాలో ఉన్న ఎయిర్ ప్యూరిఫైయర్ పనితీరును పరిశీలించి, రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని



ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాలంపల్లి నిర్మాణంలో ఉన్న రోడ్డు మరియు డ్రైన్ నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, నారాయణస్వామి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ , రాజేష్ ఇతర నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# వసతి గృహాలు తనిఖీ చేసిన వైవియు అధికారులు



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం అధికారులు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైవియు విసి ఆచార్య కె కృష్ణారెడ్డి. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథ్ రెడ్డి, రిజిస్ట్రార్ పి పద్మ ఆహారశా లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వసతి గృహ విద్యార్థులు అవసరాలను ఆరాతీశారు. ఆహార పదార్థాల నాణ్యత, వసతి గృహాల్లో ఎదురవు తున్న అసౌకర్యాల గురించి తెలుసుకొని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# 15 నుంచి 17 వరకు అగ్రగామి కిసాన్ సభ జాతీయ మహాసభలు

## రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ప్రదీప్ రెడ్డి, సుబ్బమ్మ

కడప సిటి, మేజర్‌న్యూస్: ఈనెల 15, 16,17 వ తేదీలలో పాట్నాలో మూడు రోజుల పాటు జరుగు అఖిల భారత అగ్రగామి కిసాన్ సభ పదవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత అగ్రగామి కిసాన్ సభ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఒంటెద్దు ప్రదీప్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుబ్బమ్మ లు పిలుపునిచ్చారు.జాతీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను కడప నగరం కాగితాల పంటలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశంలో నరేంద్ర మోడీ పాలన ప్రైవేటీకరణ, కాషాయీకరణ కార్పొరేట్ కరణ లతో దేశం ముందుకు నడుస్తుందని, రైతులను, నిరుద్యోగులను పేద ప్రజలను పట్టించుకోవడంలో వైఫల్యం చెందారని తీవ్ర విమర్శలు చేశారు. దేశానికి వెన్న ముక్కైనా రైతులను విస్మరిస్తే అధోగతి పడుతుందని వారు దుయ్య బట్టారు. నరేంద్ర మోడీ రైతుల సంక్షేమం గురించి, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించడంలో పూర్తి వైఫల్యం చెందారని విమర్శించారు కేవలం అనిల్ అంబానీ ఆదానీలను కాపాడడానికి ఆయన సమయం కేటాయిస్తున్నారనివారు ఆరోపిం చారు. అధికారంలోకి రాకముందు రైతులను అన్ని విధాలు ఆదు కుంటామని హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వారి సంక్షేమాన్ని పక్కన పెట్టేయడం సిగ్గుచేటని వారు మండి పడ్డారు రైతులకు స్మార్ట్ మీటర్ల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని అనేకరకాల సెజ్ పేర్లతో ప్రభుత్వాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకునే కార్యచరణ రూపొందించ కపోతే దేశంలో రైతు ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయ వర్ధన్, సగిలి రాజేంద్రప్రసాద్, చరణ్,సుందరయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను కలిసిన ఏబివిపి నాయకులు



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజంపేట శాసన సభ్యులు అకేపాటి అమర్ నాథ్ రెడ్డి ని మంగళవారం ఆకేపాడు స్టేట్లో కలిసి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆ ఏబివిపి నాయకులు వినతి పత్రం సమర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పోరాటాలకు మీ మద్ధతూ ఇవ్వాలని, నూతన ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడుస్తున్నా ఇంత వరకు విద్య రంగంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, విద్య రంగంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏటువంటి చర్యలు చేపట్టక పోవడం విచారకరం అని, ముఖ్యంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రి వారి కేటాయించిన వంటి శాఖను విడిచి పెట్టి ఇతర శాఖ ను ఎక్కువ చొరవ చూపించడం కారణంగా విద్య రంగం రాష్ట్రం లో ధీనస్థితి కి పడిపోయింది అని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. త్వరలో చేపట్టే ఉద్యమాలకు మీ మద్దతు ఇవ్వాలని వారు ఎమ్మెల్యే ని కోరడం జరిగింది.ఈ కార్య్రమంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మల్లికార్జున, పలువురు ఎబివిపి నాయకులు పాల్గొన్నారు.